

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 429 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 22 ఏప్రిల్ 2026 | వెల : 4/-



## మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

- ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని
- బంగాల్‌లో అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని వెల్లడి
- "ఒకప్పుడు కుల్టీ దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది
- కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది.
- అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం

# ధనిక రాష్ట్రం.. పేద ప్రజలు

### జనాభాలో 67% మంది పేదరికంలోనే మగ్గుతున్నారు



- తలసరి ఆదాయం, జీడీపీ పెరుగుదల పరంగా అగ్రస్థానంలో తెలంగాణ రాష్ట్రం
- ప్రపంచ స్థాయి టెక్ హబ్‌గా, పరిశ్రమల నగరంగా హైదరాబాద్
- రాష్ట్రంలోని సంపద కొంత మంది కులాల, కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని తెలుస్తోంది.





## ఇరాన్ వార్ ఎఫెక్ట్.. భారత్‌లో తగ్గిన ఎరువుల ఉత్పత్తి

- నేచురల్ గ్యాస్ ద్వారా ఎక్కువగా యూరియాను ఉత్పత్తి చేస్తారు
- భారతీయ ఎరువుల రంగంలో యూరియా చాలా ప్రాధానమైంది

## తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర

- పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు
- ఏప్రిల్ 23న ఉదయం 7 గంటలకు ప్రారంభంకానున్న పోలింగ్
- మే 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ
- తమిళనాడులో ఓటు హక్కు వినియోగించుకోనున్న 5.67 కోట్ల మంది ప్రజలు



## అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే ఢిల్లీ వెళ్లా

- "ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుంది
- ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం
- ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను పెట్టారు.
- మాజీ మంత్రి హరీశ్‌రావు




హైదరాబాద్

బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ సూచన మేరకే ఢిల్లీ వెళ్లి లాయర్లను కలిసినట్లు మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం పెట్టే అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే అక్కడి లాయర్లతో మాట్లాడి నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కాళేశ్వరం కేసులపై సీనియర్ లాయర్లతో చర్చించేం దుకు వెళ్లినట్లు చెప్పారు. "ఓటుకు నోటు కేసు కూడా రేపు సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఆ కేసు గురించి కూడా న్యాయవాదులతో చర్చించాం. ఈ కేసులో అప్పటి ముఖ్యమంత్రి, హోం మంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హోంశాఖ తరఫున అనామక లాయర్‌ను - మిగతా3లో



## మరోసారి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

- ముందస్తు ప్రకటించినట్లు ఏప్రిల్ 22తో ఇరాన్‌పై అమెరికా కాల్పుల విమరణ ఒప్పందం ముగియనుంది
- పశ్చిమాసియా యుద్ధ చర్చల్లో అమెరికా స్థానం బలంగా ఉంది
- ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం లేదు.






## ప్రధాని మోదీ ఒక 'ఉగ్రవాది'

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం సమాఖ్య స్ఫూర్తికి దక్కిన విజయం
- తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు
- "అన్నాదురై ఫొటో పెట్టుకునే ఏఐఏడీఎంకే వారు మోదీతో ఎలా కలుస్తారు?

## ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు
- ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఎత్తివేసిన ప్రభుత్వం
- నిషేధం ఎత్తివేస్తూ జీవో విడుదల చేసిన సర్కార్
- మే 1 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలకు అనుమతి



హైదరాబాద్

ఉద్యోగుల సాధారణ బదిలీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. బదిలీలపై కొనసాగుతున్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. మూడు సంవత్సరాలు ఒకే చోట పని చేస్తున్న వారి బదిలీలకు ప్రభుత్వం అనుమతినిచ్చిం ది. ఒకే చోట నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరి బదిలీ చేయనున్నట్లు వెల్లడించింది. - మిగతా3లో

# ప్రధాని మోదీ ఒక 'ఉగ్రవాది'

ప్రధాని నరేంద్ర మోదీని ఉగ్రవాదిగా అభివర్ణిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. అయితే దీనిపై వెంటనే స్పందించిన ఆయన, తాను ఆ ఉద్దేశంతో అనలేదని, ప్రధాని మోదీ ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు (టెర్రరైజింగ్) గురిచేస్తున్నారనే అర్థంలో అన్నానని వివరణ ఇచ్చారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీతో ఏఐఏడీఎంకే పొత్తుపెట్టుకోవడాన్ని ప్రశ్నిస్తూ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "అన్నాదురై ఫొటో పెట్టుకునే ఏఐఏడీఎంకే వారు మోదీతో ఎలా కలుస్తారు? ఆయన ఒక ఉగ్రవాది. ఆయన పార్టీకి సమానత్వం, న్యాయంపై నమ్మకం లేదు. అలాంటివారితో వీరు చేతులు కలపడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడమే. అన్నాదురై, కామరాజ్?, పెరియార్?, కలైంజ్ఞర్ (కరుణానిధి), బాబాసాహెబ్ అంబేద్కర్? ఆశయాలను నీరుగార్చడమే. కాంగ్రెస్-డీఎంకే కూటమి సంక్షేమం, సమగ్ర వృద్ధి, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలను అందిస్తూనే ఉంటుంది" అని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఓడించడం ద్వారా కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయని ప్రధాని మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆరోపించిన నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే దీనిపై రాజకీయ దుమారం చెలరేగడంతో ఖర్గే వివరణ ఇచ్చారు. "లేదు, లేదు. ఆయన (ప్రధాని మోదీ) ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు గురిచేస్తుంటారు. నేను ఆయనను ఉగ్రవాది అని ఎప్పుడూ అనలేదు. నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, మోదీ ఎప్పుడూ బెదిరిస్తూ ఉంటారు. ఈడీ, సీబీఐ వంటి సంస్థలు ఆయన చేతుల్లో ఉన్నాయి. ఇప్పుడు నియోజక వర్గాల పునర్విభజనను కూడా ఆయన తన చేతుల్లోకి తీసుకోవాలని అనుకుంటున్నారు. అందుకే ఆయన అందరినీ భయపెడుతున్నారని నేను అన్నాను. అంతేకానీ నేను ఆయనను ఉగ్రవాది అని అనలేదు."

**బీజేపీ ఫైర్**

ఖర్గే వివరణ ఇచ్చినప్పటికీ బీజేపీ మాత్రం ఆయనపై విమర్శలు ఆపలేదు. పైగా కాంగ్రెస్ పార్టీని 'అర్బన్ నక్సల్ పార్టీ' అని విమర్శించింది. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ రిమోట్ కంట్రోల్ దేశ వ్యతిరేక శక్తుల చేతుల్లో ఉందని ఆరోపించింది. కేంద్ర మంత్రి పీయూశ్? గోయెల్ సైతం ఖర్గే వ్యాఖ్యలను ఖండించారు. ప్రధాన మంత్రి మోదీని అవమానించినందుకు గాను కాంగ్రెస్? ఆయనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ ప్రమాదకరమైన ఆట ఆడుతోంది!**

మరోవైపు మహిళా రిజర్వేషన్లను నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్?)తో ముడిపెట్టడం ద్వారా బీజేపీ ఒక ప్రమాదకరమైన ఆట ఆడుతోందని కాంగ్రెస్? అధ్యక్షుడు



మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడాన్ని ఆయన స్వాగతించారు. మంగళవారం తమిళనాడులోని వేళచ్చేరిలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఖర్గే మాట్లాడుతూ, రాజ్యాంగ సవరణ బిల్లు-2026పై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించడానికి కేంద్రం నిరాకరించిందని ఆయన ఆరోపించారు. "2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజక వర్గాల పునర్విభజనతో, మహిళా రిజర్వేషన్లను ముడిపెట్టి మోదీ సర్కార్ ప్రమాదకరమైన ఆట ఆడింది. జనాభాను విజయవంతంగా నియంత్రించిన తమిళనాడు వంటి రాష్ట్రాలను శిక్షించడమే లక్ష్యంగా ఈ చేసింది. అందుకే ప్రతిపక్షాలు అన్నీ ఏకతాటిపైకి వచ్చాయి. ఢిల్లీలో కాంగ్రెస్? ముందుండి నడిపించగా, డీఎంకే, టీఎంసీ, ఎస్?పీ వంటి పార్టీలు భుజం భుజం కలిపి ఈ బిల్లును ఓడించాయి."

**స్టాలిన్‌దే ఆ ఘనత!**

'ఈ బిల్లుకు వ్యతిరేకంగా మొదట గళమెత్తింది తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్. ఎందుకంటే ఇది ప్రజలకు, దక్షిణాది రాష్ట్రాలకు వ్యతిరేకమైనది అంటూ ఆయన బిల్లు ప్రతులను చింపి తగలబెట్టారు. చివరకి లోక్?సభలో ఆ బిల్లు వీగిపోయింది. ఇది దేశంలోని ప్రతి పౌరుడి విజయం. సమాఖ్య స్ఫూర్తికి, న్యాయానికి దక్కిన విజయం. పంచాయతీలు, స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్. కనుక అది కాంగ్రెస్ విజయమే తప్ప ప్రధాని మోదీది కాదు' అని మల్లికార్జున ఖర్గే అన్నారు.

**మోదీ మోసం చేశారు!**

నియోజక వర్గాల పునర్విభజన ప్రక్రియను దేశాన్ని వంచించడంగా ఖర్గే అభివర్ణించారు. "2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లును మనం ఏకగ్రీవంగా ఆమోదించాం. మరి ప్రధాని మోదీ దానిని ఎందుకు అమలు చేయలేదు? 30 నెలలపాటు దానిని ఆయన కోల్డ్ స్టోరేజీలో పెట్టారు. వాస్తవానికి మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని నేను ప్రధాని మోదీకి, రిజిజుకు 3సార్లు లేఖలు రాశాను. చివరకు దీనిపై చర్చలకు అఖిలపక్ష సమావేశం కోరితే, దానికి బదులుగా విడివిడిగా పిలిచారు. ఇది దేశాన్ని మోసం చేయడమే" అని ఖర్గే విమర్శించారు. మోదీ సర్కార్? ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. దీనితో అవసరమైన మూడింట రెండు వంతుల మెజారిటీ లభించక బిల్లు వీగిపోయింది. ఈ నేపథ్యంలో సదరు బిల్లుకు అనుబంధంగా ఉన్న డీలిమిటేషన్? బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లుతో ముందుకు వెళ్లకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. వాస్తవానికి లోక్?సభ స్థానాల సంఖ్యను 543 నుంచి 816కు పెంచడంతోపాటు, మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే లక్ష్యంగా ఎన్?డీఏ సర్కార్ ఈ బిల్లును ప్రతిపాదించింది. అయితే దీని అమలును 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిగిన పునర్విభజనతో ముడిపెట్టారు.

**ఏఐఏడీఎంకే బానిసగా మారింది!**

మరోవైపు ఖర్గే ఏఐఏడీఎంకేపై కూడా విమర్శలు గుప్పించారు. ఆ పార్టీ బీజేపీకి సైలెంట్ భాగస్వామిగా మారిందన్నారు. "మీకు బీజేపీ ముందు తలవంచని నాయకుడు కావాలి. మీకు అండగా నిలబడి పోరాడే ఎంకే స్టాలిన్ వంటి వారు కావాలి. కానీ ఈ రోజు ఏఐఏడీఎంకే తన అస్తిత్వాన్ని కోల్పోయి, మోదీకి బానిసగా మారింది. కనుక తమిళనాడు ప్రయోజనాలను ఆ పార్టీ కాపాడలేదు" అని ఖర్గే విమర్శించారు. తమిళనాడుకు అందాల్సిన నిధులు, పన్నుల వాటాను కూడా మోదీ సర్కార్ నిలిపివేస్తోందని ఖర్గే ఆరోపించారు. వేళచ్చేరి కాంగ్రెస్ అభ్యర్థి జెఎంహెచ్? ఆసన్ మౌలానా తరఫున ప్రచారం చేస్తూ, ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

**ప్రభుత్వం నిద్రపోయింది!**

మరోవైపు శాసనసభల్లో మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి లేఖలు రాశారని కాంగ్రెస్ గుర్తుచేసింది. అయితే మోదీ సర్కార్ మాత్రం ఈ డిమాండ్?పై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని, ఇప్పుడు దానిని నియోజకవర్గాల పునర్విభజనతో ముడిపెట్టి ఆలస్యం చేస్తోందని విమర్శించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యునికేషన్స్?) జైరాం రమేశ్ ట్విట్టర్ వేదికగా ఈ విషయాలను వెల్లడించారు. అప్పట్లో సోనియా గాంధీ, ప్రధాని మోదీకి రాసిన లేఖను కూడా ఆయన పోస్టు చేశారు. కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం డీఎంకేతో, కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని, 28 స్థానాల్లో పోటీ చేస్తోంది. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌ను మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తోంది. కాగా ఏఐఏడీఎంకే నేతృత్వంలోని ఎన్‌డీఏ దానిని సవాల్ చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని ప్రయత్నిస్తోంది. తమిళనాడులో పోలింగ్ ఏప్రిల్ 23న జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# మేము రామమందిరం నిర్మిస్తే, మమత సన్నిహితుడు బాబ్రీ మసీద్ కడుతున్నారు

బంగాల్‌లో తొలి విడత ఎన్నికలు సమీపించిన వేళ అధికార టీఎంసీపై విరుచుకుపడ్డారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. తాము రామమందిరం నిర్మిస్తే, మమతా బెనర్జీ సన్నిహితుడు బాబ్రీ మసీద్? నిర్మిస్తున్నాడని దుయ్యబట్టారు. బంగాల్? భారత్?లోనే అంతర్భాగమని, బాబ్రీ మసీద్?ను ఎవరు నిర్మిస్తున్నా అంగీకరించేది లేదని తేల్చి చెప్పారు. రాష్ట్రాన్ని చొరబాటుదారుల రహితంగా మార్చేందుకు బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ప్రజలకు లభించిన ఒక అవకాశమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ప్రతిభ ఆధారంగా యువతకు ప్రతి సంవత్సరం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సల్‌బోని, పశ్చిమ బర్ధమాన్‌లోని కుల్టీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అమిత్? షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఒకప్పుడు కుల్టి దేశంలో ఇనుప ఖనిజ ఉత్పత్తికి కేంద్రంగా ఉండేది. కానీ మమతా బెనర్జీ ప్రభుత్వం దానిని మోకరిల్లేలా చేసింది. మేము ఈ ఇనుప నగరాన్ని దాని పూర్వ వైభవానికి తీసుకువస్తాము. అక్రమ మైనింగ్‌ను అరికడతాం. ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని సృష్టించే స్పాంజ్ ఐరన్ ఉత్పత్తిపై సమర్థవంతమైన నిషేధాలు విధిస్తాం. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాము. అర్హులైన అభ్యర్థుల నుంచి ఉద్యోగాలను దొంగిలించి, అనర్హులకు అమ్ముతున్నారు. మమ్మల్ని అధికారంలోకి తీసుకువస్తే బంగాల్‌లో ప్రతి సంవత్సరం లక్ష మంది యువతకు మెరిట్ ఆధారిత ఉపాధి కల్పిస్తామని బీజేపీ హామీ ఇస్తోంది."

**అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తాం : అమిత్ షా**

బంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. కుల్టీలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అమిత్ షా, ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఖజజని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తద్వారా బంగాల్‌లోని పౌరులందరికీ సమానమైన చట్టపరమైన రక్షణలు, హక్కులు లభిస్తాయన్నారు. నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుందన్నారు. టీఎంసీ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కొన్ని వర్గాలను సంతృప్తి పరుస్తోందని విమర్శించారు. బీజేపీ మాత్రం అందరికీ న్యాయం అనే సూత్రంతో ముందుకెళ్తున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. "ఇక్కడ (బంగాల్) బీజేపీ సర్కార్‌ను ఏర్పాటు చేయండి. మేము యునిఫాం సివిల్ కోడ్ యూసీసీని తీసుకొస్తామని చెప్పడానికి ఈరోజు నేను ఇక్కడికి వచ్చాను. ఇక్కడ చాలా మంది యువకులు ఉన్నారు. కొందరు నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. కొందరు ఒక పెళ్లి మాత్రమే చేసుకుంటున్నారు. ఇది సరైనదేనా? సోదరీమణులారా చెప్పండి. ఎవరైనా నాలుగు పెళ్లిళ్లు చేసుకోవాలా? ఇక్కడ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయండి. అప్పుడు బంగాల్‌లో ఎవరూ నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు. ఎవరు చేస్తున్నారో మీకు తెలుసు కదా? నాలుగు పెళ్లిళ్లపై బీజేపీ ప్రభుత్వం నిషేధం విధిస్తుంది."

**'భవిష్యత్తులో మేనల్లుడిని సీఎం చేయడమే దీదీ ఏకైక లక్ష్యం'**

మమతా బెనర్జీ జీవితంలో ఏకైక లక్ష్యం తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని భవిష్యత్తులో బంగాల్ ముఖ్యమంత్రిని చేయడమేనని అమిత్? షా ఆరోపించారు. అయితే, తన మేనల్లుడిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్న 'దీదీ' కలలు ఎప్పటికీ నెరవేరవని ఎద్దేవా చేశారు. బంగాల్‌లోని పేదల కోసం ప్రస్తుతం అమలవుతున్న ఏ ప్రజా సంక్షేమ పథకాన్ని కూడా బీజేపీ రద్దు చేయదని హామీ ఇచ్చారు. వాస్తవానికి, తాము ఇంకా అదనపు పథకాలను కూడా ప్రారంభిస్తామని అన్నారు. సందేశ్‌ఖాలీతో పాటు, ఆర్.జి. కర్ ఆసుపత్రి, సౌత్ కలకత్తా లా కళాశాల దుర్గాపూర్‌లోని వైద్య కళాశాల ప్రాంగణాల్లో జరిగిన నేరాలను ప్రస్తావించారు. మహిళలకు భద్రతను కల్పించడంలో విఫలమయ్యారంటూ ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల బాధ్యతలను పర్యవేక్షిస్తున్న ఒక మహిళగా ఉండి, రాత్రి 7 గంటల తర్వాత మహిళలు తమ ఇళ్లకే పరిమితం కావాలని చెప్పినందుకు దీదీ సిగ్గుపడాలని అన్నారు. అర్ధరాత్రి తర్వాత కూడా మహిళలు వీధుల్లో సంచరించినా, వారికి భద్రతను, రక్షణను తాము కచ్చితంగా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**దశాబ్దాల నాటి గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోనే పరిష్కరిస్తాం : అమిత్ షా**

అంతకుముందు బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దశాబ్దాల నాటి గూర్ఖా సమస్యను ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. గూర్ఖాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని బీజేపీ తప్ప మరే ఇతర పార్టీ కూడా కనుగొనలేదని పేర్కొన్నారు. గూర్ఖా సమాజం పట్ల తృణమూల్ కాంగ్రెస్ చేస్తున్న అన్యాయాన్ని అంతం చేస్తామని స్పష్టం చేశారు. గూర్ఖాలాండ్ ఉద్యమంలో పాల్గొన్న వారిపై ఉన్న కేసులను ఉపసంహరించుకుంటామని హామీ ఇచ్చారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గూర్ఖాల డిమాండ్లను పరిష్కరించేందుకు బీజేపీ ఒక పరిష్కారాన్ని తీసుకువస్తుందని చెప్పారు. డార్జిలింగ్‌లో జరిగిన ర్యాలీలో అమిత్ షా ఈ మేరకు ప్రసంగించారు.

# ఇరాన్ వార్ ఎఫెక్ట్.. భారత్‌లో తగ్గిన ఎరువుల ఉత్పత్తి

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు.. భారతీయ ఉత్పత్తి రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. భారతీయ ఎరువుల రంగంపై యుద్ధ ప్రభావం మరీ అధికంగా ఉన్నది. కేంద్ర వాణిజ్య శాఖ రిలీజ్ చేసిన డేటా తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. దేశంలో ఎరువుల ఉత్పత్తి సుమారు క్వార్టర్ వంతు పడిపోయినట్లు అధికారి డేటా పేర్కొన్నది. ఇండియాలో ఎరువుల ఉత్పత్తి మార్చిలో 24.6 శాతానికి పడిపోయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఎరువుల తయారీలో సహజవాయువు చాలా కీలకమైంది. అయితే పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో నేచురల్ గ్యాస్ దిగుమతి క్షీణించింది. ఎరువుల ఉత్పత్తికి కీలకమైన సహజవాయువు తగ్గడంతో.. గత ఏడాదితో పోలిస్తే మార్చి నెలలో ఎరువుల ఉత్పత్తి 24.6 శాతం తగ్గినట్లు తెలుస్తోంది. నేచురల్ గ్యాస్ ద్వారా ఎక్కువగా యూరియాను ఉత్పత్తి చేస్తారు. భారతీయ ఎరువుల రంగంలో యూరియా చాలా ప్రాధానమైంది. విస్తృతమైన భారతీయ వ్యవసాయ రంగంలో యూరియాను ఎక్కువగా వినియోగిస్తుంటారు. హోర్ముజ్ జలసంధి మూసివేయడం వల్ల ఆ మార్గం ద్వారా రావాల్సిన సహజ ఇంధన సరఫరాలు పడిపోయాయి. దీని



వల్ల ఎరువుల ఉత్పత్తి కూడా గణనీయంగా తగ్గిపోయింది. ఫెర్టిలైజర్ ఉత్పత్తికి సంబంధించిన ఇన్‌పుట్స్ అన్నీ హోర్ముజ్ జలసంధి మార్గం ద్వారానే ఇండియాకు వస్తుంటాయి. అయితే అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై దాడి చేయడంతో పరిస్థితులు తలకిందులయ్యాయి. ప్రపంచానికి అవసరమైన ఎరువుల్లో మూడో వంతు హోర్ముజ్ జలసంధి మార్గంలోనే వెళ్తుంటాయి. ఎరువులకు చెందిన ముడిసరుకుల సరఫరా దెబ్బతినడంతో.. దాని వల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార ఉత్పత్తిలో కూడా అసమతుల్యత రానున్నది. 140 కోట్ల భారతీయ జనాభాకు వ్యవసాయమే ముఖ్యమైంది. సుమారు 45 శాతం దేశ ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడుతారు. ఇక ఆహార ధాన్యాల ఉత్పత్తిలో యూరియాను అధికంగా వాడుతున్నారు. ప్రస్తుతం ఇరాన్ వార్‌లో యూరియా ఉత్పత్తి పడిపోవడం, ఫలితంగా ఎరువుల ఉత్పత్తి తగ్గడం.. ఆ ప్రభావం భారతీయ వ్యవసాయ రంగాన్ని క్షీణింపచేసే అవకాశాలు ఉన్నాయి. ఫెర్టిలైజర్ల ఉత్పత్తి 24.6 శాతం పడిపోయినట్లు కేంద్ర వాణిజ్య శాఖ ప్రకటించడం ఆందోళనకర అంశమే.

## మరోసారి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్ :** ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందం మరికొన్ని గంటల్లో ముగియనుంది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాల్పుల విరమణను పొడిగించేది లేదని ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. హర్మూజ్ దిగ్బంధంతో ఇప్పటికే విజయం సాధించాం. అద్భుతమైన డీల్‌తో చర్చలకు ముగింపు పలుకుతాం'అని అన్నారు. ముందస్తు ప్రకటించినట్లు ఏప్రిల్ 22తో ఇరాన్‌పై అమెరికా కాల్పుల విమరణ ఒప్పందం ముగియనుంది. ఈ క్రమంలో ట్రంప్ సీఎన్‌బీసీ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో ఇరాన్‌తో ఒప్పందం విజయవంతంగా ముగిస్తాం. పశ్చిమాసియా యుద్ధ చర్చల్లో అమెరికా స్థానం బలంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న కాల్పుల విరమణ ఒప్పందం పొడిగించే అవకాశం లేదు. అమెరికా తన వ్యూహాత్మక ప్రయోజనాలను కాపాడుకునే దిశగా అమెరికా కాల్పుల విమరణ ధైర్యంగా తీసుకున్న నిర్ణయం. పొడిగింపులు అమెరికా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటాయి. ఈ నిర్ణయం అమెరికా తన చర్చా శక్తిని తగ్గించకుండా, ప్రత్యర్థులపై ఒత్తిడి కొనసాగించడానికి తీసుకున్నదని ఆయన సూచించారు. మేము చివరికి ఒక గొప్ప ఒప్పందాన్ని సాధిస్తాం. అమెరికా భవిష్యత్తు చర్చలు విజయవంతంగా ముగుస్తాయని, దేశానికి లాభదాయకమైన ఫలితాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## తమిళనాడు, బంగాల్‌లో ఎన్నికల ప్రచారానికి తెర-పోలింగ్‌కు ఈసీ ఏర్పాట్లు



తమిళనాడు, బంగాల్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల ప్రచార గడువు ముగిసింది. రాజకీయ నేతల ప్రసంగాలు, భారీ బహిరంగ సభలు, రోడ్ షోలతో మారుమోగిన మైకులు ఈ సాయంత్రం 6 గంటల తర్వాత మూగబోయాయి. చివరి రోజు అన్ని పార్టీలు ముమ్మర ప్రచారం నిర్వహించాయి. తమిళనాడులోని మొత్తం 234 స్థానాలకు, బంగాల్‌లో తొలి విడతలో 152 సీట్లకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఆ రాష్ట్రంలో ఉన్న మొత్తం 234 శాసనసభ స్థానాలకు ఒకే విడతలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుంది. మొత్తం 4 వేల 23 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారు 5.73 కోట్ల మంది ఈ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వయోవృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం ఎన్నికల సంఘం ఇప్పటికే ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు, వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. మే 4న ఓట్లు లెక్కించి ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. రాష్ట్రంలో ప్రధానంగా రెండు బలమైన కూటముల మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల బరిలో డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్, ఎన్డీయే కూటమి అమీతుమీ తెల్చుకోనున్నాయి. వీటితో పాటు నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' కూడా తన సత్తచాటడానికి సిద్ధమైంది. తమిళనాడులో అధికార ఱవీఖ పార్టీ మొత్తంగా 164 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇందులో భాగంగా కొలత్తూరు నుంచి ముఖ్యమంత్రి వీ.ఖ. స్టాలిన్? బరిలో ఉన్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ (చెపాక్-తిరువల్లికేణి), సెంథిల్ బాలాజీ (కోయంబత్తూరు సౌత్) సహా ఇతర మంత్రులు పోటీ చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి నుంచి అన్నాడీఎంకే అగ్రనేత ఎడప్పాడి కె. పళనిస్వామి (ఎడప్పాడి), బీజేపీ నేతలు ఎల్.మురుగన్, తమిళసై సౌందరరాజన్? బరిలో ఉన్నారు. విజయ్ నేతృత్వంలోని ుఖ మొత్తం 234 స్థానాల్లో పోటీ చేస్తుండగా, విజయ్? పెరంబూర్, తిరుచ్చి తూర్పు నుంచి పోటీ చేస్తున్నారు. బంగాల్ శాసనసభ ఎన్నికల తొలి విడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొత్తం 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో హోరాహోరీగా సాగిన ఎన్నికల ప్రచారం ఈ సాయంత్రం ముగిసింది. ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 1,478 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 16 జిల్లాల్లో పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.82 కోట్ల మంది ఓటర్లు ఉండగా మొదటి విడత ఎన్నికల్లో సుమారు 3.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40 వేలకుపైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. దాదాపు 10 వేల 361 పోలింగ్ కేంద్రాలను పూర్తిగా మహిళా సిబ్బందితోనే నిర్వహించనున్నారు. వృద్ధులు, వికలాంగుల కోసం వీల్ చైర్లు, ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, నీడ వంటి వసతులను కల్పించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వేలాది పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

**2.5 లక్షల మంది సాయుధ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు**

మరోవైపు ఎన్నికలు సజావుగా సాగేందుకు సుమారు 2.5 లక్షల మంది సాయుధ సిబ్బందిని ఎన్నికల సంఘం మోహరించింది. 8 వేల కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలను అత్యంత సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. మాల్డా, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్‌పూర్ జిల్లాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఈసారి ఎన్నికల ప్రచారంలో ఎస్ఐఆర్ అంశం రాజకీయంగా తీవ్ర వివాదస్పదమైంది. ఒక్క ముర్షిదాబాద్‌లోనే 7.4 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించడం రాజకీయ దుమారం రేపింది. బంగాల్‌లో మిగిలిన 142 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 29న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. వీటితో పాటు ఇటీవల జరిగిన కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రానున్నాయి.

**భవానీపూర్‌పైనే అందరి దృష్టి**

బంగాల్‌లో టీఎంసీ, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ(ఎం) బరిలో ఉండగా, తీవ్ర పోటీ మాత్రం టీఎంసీ- బీజేపీ మధ్య నెలకొంది. ముఖ్యంగా భవానీపూర్ నియోజకవర్గంపైనే అందరి దృష్టి నెలకొంది. బంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. 2021లో జరిగిన ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లు రాగా, మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) 213 సీట్లతో భారీ విజయాన్ని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

**మమతా - సువేందు మధ్య హోరాహోరీ పోరు**

బంగాల్ మొదటి దశలోని కీలక అభ్యర్థుల్లో బీజేపీ, టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రముఖులు ఉన్నారు. ముఖ్యంగా కూచ్ బెహార్, డార్జిలింగ్, సిలిగుడి, అసన్‌సోల్, బెర్హాంపూర్, కోల్‌కతా వంటి ప్రాంతాల్లోని అత్యంత కీలకమైన స్థానాలలో వీరు బరిలో ఉన్నారు. ముఖ్యంగా బంగాల్ సీఎం మమతా బెనర్జీ, ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి మధ్య హోరాహోరీ పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. తొలి విడతలో బీజేపీ నుంచి దిలీప్ ఘోష్, స్వపన్ దాస్‌గుప్తా అటు టీఎంసీ నుంచి జగదీష్ చంద్ర బసునియా, సూర్యకాంత డోలుయ్, సత్యజిత్ బర్మన్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం 284 మంది అభ్యర్థులను ప్రకటించగా తొలి విడతలో అధీర్ రంజన్ చౌదరి, మౌసమ్ నూర్, మాధవ్ రాయ్ వంటి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

**48 గంటల ముందే అంతా బంద్**

పోలింగ్?కు 48 గంటల ముందుగానే అన్ని బహిరంగ సభలు, ఎన్నికల సంబంధిత కార్యక్రమాలు, ప్రచారం తప్పనిసరిగా నిలిపివేయాలని ఎన్నికల సంఘం 'నమూనా ప్రవర్తనా నియమావళి' (మోడల్ కోడ్ కండక్ట్?) నిర్దేశిస్తోంది. 'ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951'లోని సెక్షన్ 126 (1)(ఎ) ప్రకారం ఏదైనా పోలింగ్ ప్రాంతంలో ఎన్నికల పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయం వరకు ఉండే 48 గంటల్లో ఆ ప్రాంతంలో ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలు నిషేధిస్తారు. అంతేకాకుండా, 'ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951'లోని సెక్షన్ 126ఆ ప్రకారం ఏప్రిల్ 9 ఉదయం 7 గంటల (అసోం, కేరళ, పుదుచ్చేరిలో పోలింగ్ ప్రారంభమైన సమయం) నుంచి ఏప్రిల్ 29 సాయంత్రం 6:30 గంటల (బంగాల్‌లో చివరి దశ పోలింగ్ ముగిసే సమయం) మధ్య కాలంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించడం నిషేధించామని ఎన్నికల సంఘం పేర్కొంది.

# రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు

-మొదటిపేజీ తరువాయి

శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులతో మీడియాతో రేవంత్ రెడ్డి, కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..'కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అమృత్– 2 పథకంలో భాగంగా 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు చేసింది. అందులో భాగంగా 1 కోటి 98 లక్షల రూపాయలతో ఈరోజు రేకుర్తి చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. డ్రైనేజీ నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు రేకుర్తి చెరువును అందంగా తీర్చిదిద్ది కరీంనగర్ ప్రజలు కుటుంబాలతో కలిసి వచ్చి సేద తీరేలా మినీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా. దీంతోపాటు కరీంనగర్ గల్లీలోని రోడ్లను నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో గుంతలు పడ్డ అన్ని గల్లీల్లో రోడ్లను నిర్మిస్తాం.

**రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు..**

ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు తిట్టుకుంటున్నారు. నువ్వు చావాలని ఒకరు, నేను చావాలని కోరుకుంటావా? అని ఇంకొకరు చావుల గురించి మాట్లాడుకుంటున్నారు. నిజానికి వీళ్లిద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను సంపుకొనితింటున్నారు. కాళేశ్వరం విషయంలో లక్ష కోట్ల రూపాయల స్కాం జరిగిందని గత ఎన్నికల్లో పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక



అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీ అక్రమాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాశారు. నిజానికి వాటి విలువ రూ.9 వేల కోట్లు మాత్రమే. డిజైన్ లోపాలవల్లే ఆయా బ్యారేజీలు డ్యామేజీ అయ్యాయని అందరికీ తెలుసు. అయినా లక్ష కోట్ల ధనం వృథాపైనా, అవినీతిపైన సీబీఐ విచారణ జరపాలని ఎందుకు కోరడం లేదు? కేసీఆర్ కుటుంబాన్ని కాపాడటానికే రేవంత్ రెడ్డి చాలా తెలివిగా 9 వేల కోట్లపైనే విచారణ జరపాలని సీబీఐ లేఖ రాస్తున్నారు. మోటార్ల కొనుగోలులోనే పెద్ద అవినీతి చేశారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాళేశ్వరం విషయంలో వీళ్లు ఆడుతున్న డ్రామాలపై తెలంగాణ ప్రజలకు త్వరలోనే లేఖ రాస్తాం.

జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద విధానాలను పాటిస్తోంది. జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక అలిగి ఢిల్లీ పోయారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాళ్లే బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కోసం పోయారని అంటున్నారు. అన్నీ అబద్దాలే. బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తే ఉండదు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ దే. భవిష్యత్తులో జరిగేది కూడా అదే. బీజేపీ ఎన్నడూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలొస్తే బీజేపీ గెలుస్తుంది. తన సీటు ఖాళీ అవుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి ఏకంగా రాహుల్ గాంధీ సీటుకు ఎసరు పెట్టారు. తెలంగాణలో బీజేపీ గెలిచే అవకాశాల్లేవని జీవన్ రెడ్డి అన్నంత మాత్రాన నిజం కాబోదు. ఆ మాటకొస్తే నిజామాబాద్ లో ఎవరు గెలిచారు. తెలంగాణలో 8 ఎంపీ సీట్లు బీజేపీ గెలుచుకుంది.

**తేజస్వీ సూర్య కామెంట్స్‌పై..**

తేజస్వీ సూర్య వ్యాఖ్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరించాయి. తెలంగాణ ఉద్యమకారులను దేశ భక్తులతో పోల్చారని తేజస్వీ నాతో చెప్పారు. దేశ విభజన సమయంలో కాంగ్రెస్, బ్రిటీషర్ల విధానాల వల్ల లక్షలాది మంది చనిపోయారు. తెలంగాణ విషయంలోనూ కాంగ్రెస్ చేసిన తప్పిదాల వల్ల 1400 మంది బలిదానమయ్యారని తేజస్వీ చెప్పారు. ఈ విషయాన్ని వక్రీకరించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నిజానికి పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీలే తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తే.. అడ్డుకుని తెలంగాణ బిల్లును ఆమోదించి సుష్మాస్వరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీలే కదా. ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అని రేవంత్ రెడ్డే చెప్పారు కదా. అట్లాంటి వ్యక్తి కేబినెట్ లో మంత్రులుగా ఉన్న వాళ్లు బీజేపీని విమర్శించడం హాస్యాస్పదం అంటూ వ్యాఖ్యలు చేశారు.

# కాంగ్రెస్ సీఎం.. ఎన్డీఏ నేతలతో స్నేహం

**హైదరాబాద్ :** జాతీయ రాజకీయాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెంటర్ ఆఫ్ ద అట్రాక్షన్ గా నిలుస్తున్నారు. ఎన్డీఏ నేతలతో ఆయన నెరుపుతున్న స్నేహం జాతీయ మీడియాను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రధానంగా కేంద్రం తీసుకువచ్చిన డీలిమిటేషన్ బిల్లుపై తొలి నుంచి తీవ్ర వ్యతిరేక స్వరం వినిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర దక్షిణాది సీఎంలను కార్యోన్ముఖులు చేశారని అంటున్నారు. దీంతో అటు కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా రేవంత్ రెడ్డికి ప్రాధాన్యం పెరిగింది. ఇలాంటి మయంలో ఆయన ఎన్డీఏ నేతల విందు భేటీకి హాజరై తనదైన రాజకీయాన్ని ఆవిష్కరించారనే చర్చకు కేంద్ర బిందువుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం జాతీయ రాజకీయ పరిణామాలు గమనిస్తే అధికార ఎన్డీఏ కూటమి, విపక్ష ఇండియా కూటమికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఎన్డీఏ కూటమి నేతలు నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ భేటీకి హాజరుకావడం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. మహిళా బిల్లు ఓడిపోయిన కారణంగా అటు బీజేపీ పెద్దలు, ఇటు కాంగ్రెస్ నేతలు తదుపరి వ్యూహంపై సమాలోచనలు చేస్తున్న సమయంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్డీఏ ఎంపీలు, ఇతర నేతలతో సరదాగా గడపడమే హాట్ టాపిక్ అవుతోంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉన్నారు. శుక్రవారం మహిళా బిల్లుపై ఓటింగ్ నిర్వహించిన కారణంగా ఆయన దేశ రాజధానిలో ఉండి విపక్షాన్ని సంఘటితం చేయడంపైనే దృష్టి పెట్టారు. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించి తమ మాట నెగ్గించుకున్నామని సంబరాలు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో



ఆయన శనివారం ఉదయం ఏపీకి చెందిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఇంటికి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది ఎంపీలకు కేంద్ర మంత్రి విందు ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి మంత్రులు రామ్మోహననాయుడు, కుమారస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఏపీకి చెందిన పలువురు టీడీపీ సీనియర్లు వెళ్లారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా వారిని కలిసేందుకు మంత్రి శ్రీనివాసవర్మ నివాసానికి వెళ్లారని అంటున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణకు చెందిన బీజేపీ నేత లక్ష్మణ్ కూడా హాజరయ్యారు. అంతా కలిసి సరదాగా మాట్లాడుకున్నారు. రాజకీయానికి అతీతంగా జరిగిన ఈ కార్యక్రమానికి చెందిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. విభిన్న రాజకీయ వేదికల్లో ఉన్న ముఖ్య నేతలు ఒక చోట కలుసుకోవడం, సరదాగా నవ్వుతో మాట్లాడుకోవడం అరుదైన సంఘటనగా వ్యాఖ్యానిస్తున్నారు. సీఎం రేవంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా జాతీయ స్థాయిలో ఆయన ప్రాధాన్యత పెరగడంతో ఈ కార్యక్రమం కూడా అందరి దృష్టిని ఆకర్షించిందని చెబుతున్నారు.

# ప్రైవేట్ వీడియోలతో బాలికలు, యువతుల్ని బ్లాక్ మెయిల్

**హైదరాబాద్ :** సోషల్ మీడియా వేదికగా చేసుకుని బాలికలు, యువతులను మోసం చేస్తున్న కోడూరి చంద్రశేఖర్ ఆజాద్ అలియాస్ అర్జున్ ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఖరీదైన కార్లు, పబ్‌లలో దిగిన ఫొటోలను చూపిస్తూ తాను రిచ్ ఫ్యామిలీకి చెందినవాడినని నమ్మించి చాటింగ్ ద్వారా అమ్మాయిలకు దగ్గరయ్యేవాడు. తరువాత ప్రేమ పేరుతో లోబరుచుకుని వారితో ఏకాంతంగా గడిపిన వీడియోలు, ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేసి డబ్బు గుంజుతున్నట్లు గుర్తించారు. గడిచిన రెండేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 20 మందికి పైగా యువతులను అర్జున్ మోసం చేసినట్లు తెలుస్తోంది. బాధిత యువతుల ఫిర్యాదుతో నిందితుడిపై మరో 3 కేసులు నమోదు చేశారు. మరో కేసును నార్సింగి పీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్సై వినోద్‌కుమార్ దర్యాప్తు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం చామళ్లమూడికి చెందిన ఆజాద్ అలియాస్ అర్జున్ ప్రస్తుతం మియాపూర్‌లో ఉంటున్నాడు. ధనవంతుల ఇళ్లల్లో పనిచేసే డ్రైవర్స్, వాచ్‌మెన్, ఇతర సిబ్బందితో పరిచయం పెంచుకుని వారికి కొంత నగదు ఇస్తూ ఆ ఇంట్లోని బాలికలు, యువతుల్ని ట్రాప్ చేసేవాడు. నిందితుడు అర్జున్ కేవలం సోషల్ మీడియా చాటింగ్‌కే పరిమితం కాలేదు. బాలికలు, యువతులతో ఏకాంతంగా ఉన్న గడిపిన సమయంలో రహస్యంగా ఫొటోలు, వీడియోలు తీసేవాడు. తనతో శారీరక సంబంధం పెట్టుకున్న వారికి ఆ ప్రైవేట్ వీడియోలు చూపించి బాధితులను బ్లాక్ మెయిల్ చేసేవాడు. వారి వద్ద నుంచి వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసేవాడు. జూబ్లీహిల్స్‌కు చెందిన ఒక 15 ఏళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. తరువాత మాయమాటలతో బాలికను లోబరుచుకున్నాడు. రాత్రివేళ ఎవరూ లేని సమయంలో ఇంటికెళ్లి బాలికను కలిసేవాడు. ఇది గమనించిన బాలిక తల్లి



ఫిర్యాదుతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోక్సో కేసులో జైలుకు వెళ్లినా, బయటకు వచ్చాక మళ్లీ ఆ బాలికను వేధించాడు. వారి డ్రైవర్ కృష్ణ, అతడి భార్య సరస్వతి సెల్‌ఫోన్లలో ఆ బాలిక నిందితుడు అర్జున్‌తో తరచుగా మాట్లాడేది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెతో నిందితుడు ఏకాంతంగా గడిపేవాడు. ఈ విషయం ఇంట్లోవాళ్లకు చెబుతానంటూ డ్రైవర్ భార్య బాలికను బెదిరించింది. మరోవైపు అర్జున్ కూడా బెదిరించడంతో ఇంట్లో దాచిపెట్టిన రూ.29 లక్షల నగదును చోరీ చేసిన బాలిక తనను బ్లాక్ మెయిల్ చేస్తున్న అర్జున్‌కు రూ.13 లక్షలు ఇవ్వగా, డ్రైవర్ భార్య సరస్వతికి 10 లక్షలు ఇచ్చినట్టు ఫిర్యాదు చేశారు. నార్సింగికి చెందిన మరో యువతిని కూడా నిందితుడు మోసం చేశాడు. గుంటూరులో కాలేజీలో చేరేందుకు వెళ్లిన ఆమెను హోటల్‌కు తీసుకెళ్లి శారీరకంగా కలిశాడు. తరువాత పలుమార్లు ఇద్దరూ పబ్‌లు, హోటళ్లకు వెళ్లారు. ఆ తరువాత ప్రైవేట్ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి ఆమె నుంచి గోల్డ్ చైన్ కాజేశాడు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఓ కంట కనిపెట్టాలని, వారి చర్యలు కొంచెం భిన్నంగా, అనుమానంగా కనిపిస్తే విషయాలు ఆరాతీయాలని లేకపోతే దారుణాలు జరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.

## ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగులను బదిలీ చేయనున్న తెలంగాణ ప్రభుత్వం, వితంతువులు, స్పౌజ్, కొన్ని కేటగిరీల అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. జనగణన విధుల్లో ఉన్న వారికి బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలకు షెడ్యూలు విడుదలయింది. సాధారణ బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ బదిలీల మార్గదర్శకాలతో ఆర్థిక శాఖ జీవో 38 విడుదల చేసింది. మే 1 నుంచి 31 వరకు బదిలీలకు షెడ్యూలు ప్రకటించింది. ఈ ఏడాది జనవరి 1 నాటికి ఒకే చోట మూడేళ్లుగా పని చేస్తున్న ఉద్యోగులు బదిలీకి దరఖాస్తు చేసుకోవచ్చు. గతేడాది డిసెంబరు 31 నాటికి ఒకే చోట నాలుగేళ్లు పని చేస్తున్న ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాలని నిర్ణయించింది. వచ్చే ఏడాది మే 31లోగా ఉద్యోగ విరమణ చేసే వారికి స్వచ్ఛందంగా కోరుకుంటే తప్ప బదిలీలు ఉండవు. ఒకే కేడర్ లో 40 శాతానికి మించి ఉద్యోగును బదిలీ చేయకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. బదిలీల్లో పలు కేటగిరీలకు ప్రాధాన్యమివ్వనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం వెల్లడించింది. స్పౌజ్, వితంతువు, వచ్చే ఏడాది మే 31లోగా రిటైర్ అయ్యే వారు, 70 శాతానికి మించి వైకల్యం ఉన్న వారు మానసిక వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు ఉన్న వారు, క్యాన్సర్, న్యూరో సర్జరీ, కిడ్నీ, లివర్ ట్రాన్స్ ప్లాంట్, ఓపెన్ హార్ట్ సర్జరీ, ఎముకల టీబీ ఉన్న ఉద్యోగులు బదిలీల్లో ప్రాధాన్యత కల్పిస్తారు. ప్రస్తుతం అప్రాధాన్యత పోస్టుల్లో ఉన్న ఉద్యోగులను ప్రాధాన్యత స్థానాల్లోకి బదిలీ చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాల్లో వెల్లడించింది. కఠినమైన ప్రాంతాల్లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వారికి కూడా బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు. స్పౌజ్ కేటగిరీలో మూడేళ్ల ఏళ్ల నిబంధన వర్తించదు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఉద్యోగుల ఆప్షన్లను స్వీకరించి బదిలీలు చేయనున్నారు. విద్యాశాఖ, పోలీస్, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు, రవాణ, అటవీ శాఖలు విడిగా ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేస్తాయి. 5 ప్రాంతాలను ఆప్షన్లుగా ఎంచుకోవచ్చు : మే 1 నుంచి 7 వరకు ఉద్యోగ సంఘాలతో చర్చించి ఖాళీలు, కచ్చితంగా బదిలీ చేయాల్సిన ఉద్యోగుల వివరాలను వెల్లడిస్తారు. మే 8 నుంచి 15 వరకు ఉద్యోగుల నుంచి ఆప్షన్ల స్వీకరిస్తారు. ఉద్యోగి గరిష్టంగా 5 ప్రాంతాలను ఆప్షన్లుగా ఎంచుకోవచ్చు. మే 16 నుంచి 24 వరకు ఉద్యోగుల బదిలీల దరఖాస్తుల పరిశీలించి 25 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీల ఉత్తర్వుల జారీ చేస్తారు. బదిలీ ఉత్త్వులు ఇచ్చిన మూడు రోజుల్లో ఉద్యోగి రిలీవ్ అయినట్లుగా పరిగణిస్తారు. జూన్ 1 నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. జనగణన విధుల్లో ఉన్న బదిలీల మార్గదర్శకాలు వర్తించవని ప్రభుత్వం తెలిపింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఆన్ లైన్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ చేపడతారు. అవసరమైతే హార్డ్‌షిప్ పోస్టులకు లాటరీ విధానం అమలు చేస్తారు. రాష్ట్రపతి ఉత్తర్వులకు లోబడి బదిలీల ప్రక్రియ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో చేపట్టనున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

## అక్రమ కేసులను ఎదుర్కొనేందుకే దిల్లీ వెళ్లా




-మొదటిపేజీ తరువాయి

పెట్టారు. నిందితుల తరఫున పేరు మోసిన లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారు. రేపటి విచారణలో ముద్దాయిగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారు. రేవంత్‌రెడ్డి దిల్లీలో రాత్రి రాహుల్‌గాంధీతో, ఉదయం భాజపా వాళ్లతో తిరిగారు. కేసీఆర్ నిన్న బయటికి వచ్చినందుకే రెండో విడత రైతు భరోసా విడుదల చేశారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సింది.. పంట చేతికి వచ్చాక వేశారు. కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని ఇన్నాళ్లు దుష్ప్రచారం చేశారు" అని హరీశ్‌రావు అన్నారు

# ధనిక రాష్ట్రం.. పేద ప్రజలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం దేశంలో తలసరి ఆదాయం, జీడీపీ పెరుగుదల పరంగా అగ్రస్థానంలో నిలుస్తోంది. హైదరాబాద్ ప్రపంచ స్థాయి టెక్ హబ్‌గా, పరిశ్రమల నగరంగా పేరు తెచ్చుకుంటే రాష్ట్రం మొత్తంగా "ధనిక రాష్ట్రం"గా ప్రచారం కూడా బలమైంది. కానీ ఇటీవల వచ్చిన సమగ్ర సామాజిక ఆర్థిక కుల సర్వే సమాచారం ఒక వేర్వేరు రాష్ట్రంలోని సంపద కొంత మంది కులాల, కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని తెలుస్తోంది. జనాభాలో 67% మంది పేదరికంలోనే మగ్గుతున్నారు. అంటే ధనిక రాష్ట్రం అంటే సంపద కొందరి చేతుల్లో మాత్రమే ఉండి, అధికారం భూమి అవకాశాలు కూడా వారి చేతిలోకి వెళ్లిన స్థితి.తలసరి ఆదాయం పరంగా తెలంగాణ దేశంలో మొదటి?రెండో స్థానంలో ఉండటం వాస్తవం. 2023?24 అంచనాల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం సుమారు రూ.3.5?3.8 లక్షల మధ్య ఉంది. కానీ ఈ సగటు పైన ఉండిపోతూ, ఉపాధి, ఆస్తులు, అప్పులు, విద్య, ఆరోగ్యం వంటి 42 సూచీల ఆధారంగా తయారు చేసిన సోషియో?ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వే–2024 ప్రకారం రాష్ట్ర జనాభాలో 67 శాతం మంది ప్రజలు కనీస జీవన ప్రమాణం కూడా అందుకోలేని స్థితిలో ఉన్నారు. అంటే మొత్తం ధనం కొందరి కుటుంబాల కుటుంబాల్లో మాత్రమే ఒక చక్రంలా తిరుగుతూ, మిగతా భాగానికి హక్కు బాధ్యత స్టేటస్ లేకుండా పోయింది.ప్రభుత్వం 42 సూచీల ఆధారంగా కాంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్ (సీబీఐ) తయారు చేసింది. చదువు, ఉద్యోగం, ఆదాయం, ఆస్తులు, అప్పులు, రాజకీయ ప్రాతినిధ్యం, నివాస సౌకర్యాలు, విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటివాటిని స్కోర్‌లుగా మార్చారు. ఈ స్కోర్ 0?126 మధ్య ఉంటుంది. 0 నుంచి 81 లోప తీవ్ర పేదరికం, సామాజిక?ఆర్థికంగా బాహ్యంగా వెనుకబడిన స్థితి. 81 కంటే ఎక్కువ ఉంటే సాపేక్షంగా మెరుగైన, స్థిరపడిన స్థితి. సర్వేలో 242 కులాల్లో 135 కులాలు 0?81 శ్రేణిలో ఉన్నాయి. అంటే రాష్ట్రంలోని సగానికన్నా ఎక్కువ కులాలు దీర్ఘకాలిక పేదరిక చక్రంలో ఉన్నాయి. ఈ సీబీఐ స్కోర్‌లను కులం?ప్రాంతం?జెండర్ వారీగా విశ్లేషిస్తే, ఎవరికి ఎలా అవకాశాలు అందడం లేదో స్పష్టం అవుతుంది. షెడ్యూల్డ్ కాస్ట్(ఎస్సీ)లో 97 శాతం మంది రాష్ట్ర సగటు కన్నా తక్కువ స్థాయిలో ఉన్నారని సీబీఐ సూచిస్తోంది. వ్యవసాయ కూలీలు, దస్తూరీ పనులు, అస్థిర ఉద్యోగాలు, అప్పుల బరువు, విద్యలో ప్రవేశాల పరిమితి, గుడిసెల ప్రజానీకంగా ఉండడం వారిని పేదరిక చక్రంలో పట్టుకుని పెట్టాయి. ఈ కులాలకు చెందిన భూములు, ఆస్తులు చాలా తక్కువగా ఉండడం వారి స్థితిని మరింత గంభీరంగా మార్చింది. షెడ్యూల్డ్ ట్రైబ్స్(ఎస్టీ) 99 శాతం మంది రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. అటవీ?పర్వత ప్రాంతాల్లో నివాసం, ప్రపంచానికి దూరం, ఆధునిక వనరులు?ఉద్యోగాలు అందకపోవడం వారి స్థితిని మరింత గంభీరంగా చేస్తున్నది. వారికి దగ్గరలో ఉన్న వనరులు కూడా సరైన విధంగా ప్రయోజనం చేకూరడం లేదు. ఇక బ్యాక్‌వర్డ్ క్లాసెస్(బీసీలు) 71 శాతం రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56% మందిగా ఉండడం వల్ల వీరు కూడా "సింహభాగం" కన్నా ఎక్కువ వెనుకబడి ఉన్నారు.హైదరాబాద్ చూస్తే ఎత్తయిన భవనాలు కనిపిస్తాయి. అంటే సంపద కొందరి చేతుల్లోనే ఉంది. తెలంగాణలో ఆర్థికంగా బాగున్న కులాలు రెడ్డి, కరణం, బ్రాహ్మణులు, కోమటి, పట్నాయక్‌లు, వర్మ, ఓసీ క్రిస్టియన్లు, అయ్యంగార్లు, కమ్మ, అయ్యంగులు, వెలమ, రాజు, కాపులు తదతరులు ఉన్నారు. బీసీలలో తెలంగాణలో 56 శాతం ఉన్నారు. ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 10 శాతం, ఓసీలు 15 శాతం ఉన్నారు. కానీ 67 శాతం ప్రజలు సగటు జీవన ప్రమాణం కన్నా తక్కువ స్థాయిలో బతుకుతున్నారు.

# దేశానికే ఉక్కు చట్రంగా నిలుస్తున్న సివిల్ సర్వెంట్స్

ప్రభుత్వ పాలన సజావుగా జరగడానికి, అర్హులందరికీ పథకాలు చేరడానికి, అవినీతిరహిత పాలనకు, కొత్త పథకాలను రచించి అమలు చేయడానికి, అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయపరుస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి, అందరికీ సమన్యాయం చేయడానికి, శాంతిభద్రతల పరిరక్షణ, అంకిత భావంతో నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనంగా జాతీయ సినిల్ సర్వీసెస్‌కు సంబంధించిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి పలు రకాలైన ఉన్నతాధికారులు నిలుస్తున్నారు. సివిల్ సర్వెంట్లు జాతికి ఉక్కు చట్రాలుగా నిలుస్తున్నారని సర్దార్ పటేల్ అనడం సముచితంగా ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగంలో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న సివిల్ సర్వెంట్ల గూర్చి అవగాహన కల్పించడానికి, వారి అమూల్య నిస్వార్థ సేవలను కొనియాడడానికి ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

**జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం చరిత్ర:**

21 ఏప్రిల్ 1947న నాటి స్వతంత్ర భారత తొలి గృహాల మంత్రి సర్దార్ పటేల్ తొలి బ్యాచ్ ఐఏఎస్ ప్రొబేషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ "భారత దేశానికే ఉక్కు చట్రాలు (స్టీల్ ఫ్రేమ్స్)గా సివిల్ సర్వెంట్స్" నిలుస్తారని పేర్కొనడం జరిగింది. జాతీయ సమైక్యతను కాపాడుతూ సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగడానికి సివిల్ సర్వెంట్స్ చేసేతున్న సేవలు అనన్య సామాన్యుని కొనియాడడం నేటికీ జరుగుతూనే ఉన్నది. సివిల్ సర్వెంట్స్ అనాదిగా చూపుతున్న అంకితభావం, అమూల్య సేవలు, అవసర సంస్కరణలు, సుపరిపాలన, విలక్షణ పని తీరు లాంటి అంశాలను గుర్తు చేసుకోవడానికి 2006 నుంచి ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం నిర్వహిణచుకుంటున్నాం.

**భారత సివిల్ సర్వీసెస్ పితామహుడు**

బ్రిటీష్ ఇండియా గవర్నర్ జనరల్ (1786 – 93) "చార్లెస్ కార్న్‌వాలిస్" తొలిసారి భారత సివిల్ సర్వీస్ విభాగాన్ని ప్రారంభించడం, దాని క్రమశిక్షణాయుత నిర్మాణంతో పాటు భారతీయ యువతకు కూడా సివిల్ సర్వీసుల్లో చేరడానికి అవకాశం కల్పించడం కారణంగా చార్లెస్ కార్న్‌వాలిస్‌ను భారత సివిల్ సర్వీసెస్ పితామహుడిగా అభివర్ణించారు. కార్న్‌వాలిస్ చొరవతో ప్రతిభ ఆధారిత పదోన్నతుల కల్పన, అవినీతికి తావులేకుండా సివిల్ సర్వెంట్స్‌కు ఉన్నత వేతనాలు అందించడం, నైతిక విలువల ప్రమాణాలు అమలు చేయడం లాంటి ప్రగతిశీల విధానాలను అమలులోకి తేవడం కూడా జరిగిందని గమనించాలి. నేటి సివిల్ సర్వీసెస్ విభాగానికి నాటి సంస్కరణలే పునాది మారడం హర్షణీయం.

**యుపిఎస్‌సి పరీక్షలతో సివిల్ సర్వెంట్స్ ఎంపిక:**

ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఆక్ట్ 1861 ప్రకారం పోటీ పరీక్షలను నిర్వహించి సివిల్ సర్వెంట్స్‌ను ఎంపిక చేస్తారు. నేడు ప్రతి ఏట యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ లేదా యూపిఎస్‌సి నేతృత్వంలో మూడు దశల్లో సివిల్ సర్వెంట్స్ ఎంపిక పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. తొలుత ప్రిలిమినరీ రాత పరీక్ష, తర్వాత మెయిన్స్ రాత పరీక్ష, అంతిమంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను పారదర్శకంగా నిర్వహించి అభ్యర్థులను సివిల్ సర్వెంట్స్‌గా ఎంపికచేస్తారు. సివిల్ సర్వీస్ విభాగాన్ని క్రీ. పూ. 200 కాలంలోనే చైనాలో అమలు పరిచారని గమనించాలి. జిల్లా కలెక్టర్లు, పోలీసు కమీషనర్లు లేదా ఎస్పీలు లాంటి సివిల్ సర్వెంట్స్ నిత్యం క్షేత్రస్థాయిలో తమ అపారమైన విధులను అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. ఆదర్శ ఉన్నతాధికారులుగా ఎనలేని సేవలు చేసేతున్న సివిల్ సర్వెంట్లలలో కొందరు స్వార్థం గుప్పిట్లో చిక్కి అవినీతి అక్రమాలు చేయడం, అధికారాలను దుర్వినియోగం చేయడం, రాజకీయ నాయకులకు గులాంగిరీ చేయడం లాంటి లంచాలు, అపకీర్తి మరకలతో సివిల్ సర్వెంట్ల వర్గానికే అపకీర్తి తేవడం విచారకరం. ఇప్పటికైనా సివిల్ సర్వెంట్లు తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ పేదల పక్షపాతులుగా, నైతిక విలువల పరిరక్షకులుగా నిలవాలని కోరుకుందాం, నికార్సయిన సివిల్ సర్వెంట్లకు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

# సంపాదకీయం

## ఐటీ ఉద్యోగుల మెడపై ఏఐ కత్తి

2026 తొలి త్రైమాసికంలో టెక్ రంగం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఈ 2026 మొదటి మూడు నెలల్లోనే 73 వేల మందికి పైగా టెకీలు ఉద్యోగాలు కోల్పోయారు. మెటా, ఒరాకిల్, స్నాప్ చాట్ వంటి దిగ్గజ కంపెనీలు భారీగా లేఆఫ్స్ చేశాయి. మెటా కంపెనీ ఇటీవలే 8 వేల మందిని తొలగిస్తున్నట్లు తెలిపింది. ఏఐతో భర్తీ చేస్తూ ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీలు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ ఏడాది చివరి నాటికి 3 లక్షల మందికి ఉపాధి పోవచ్చనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటే ఒకప్పుడు యువత కలల జాబ్. కానీ ఇప్పుడు అంతా తారుమారు అయింది. ఐటీ ఉద్యోగం అంటే ఎప్పుడు ఊడిపోతుందో చెప్పలేని పరిస్థితి వచ్చింది. టెక్ రంగానికి 2026 సంవత్సరం ఒక పీడకలలా మారిపోతోంది. ఎందుకంటే గత మూడు నెలల్లోనే 95 కంపెనీలు 73,200 మందికి పైగా ఐటీ, టెక్ ఉద్యోగులను తొలగించాయి. ఇది ఇక్కడితోనే ఆగిపోయేలా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో స్నాప్, ఒరాకిల్, డిస్నీ, మెటా వంటి ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజాలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది 2026 చివరి నాటికి ఉద్యోగుల తొలగింపుల సంఖ్య 3 లక్షలకు చేరవచ్చనే అంచాలను ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు కంపెనీలు వృద్ధి గురించి మాట్లాడితే కేవలం ఏఐ ఎఫిషియన్సీ జపం చేస్తున్నాయి. తమ ఉద్యోగులకు స్నాప్ సీఈఓ ఇవాన్ స్పీగెల్ పంపిన మెమోలో ఓ పచ్చి నిజాన్ని నివేదించారు. ఉద్యోగాల కోత కంపెనీకి ఒక అగ్ని పరీక్షగా అభివర్ణించారు. ఏఐ టూల్స్ తో తక్కువ మందితోనే ఎక్కువ పని చేయించవచ్చని, దీంతో ఏడాదికి 500 మిలియన్ డాలర్లు ఆదా అవుతాయని తెలిపారు. అంటే, మనుషుల కంటే మెషీన్ల ద్వారానే చౌకగా పనులు పూర్తి చేయవచ్చని టెక్ కంపెనీలు భావిస్తున్నాయని ఆయన మాటల్లో అర్థమవుతోంది. మరోవైపు.. టెక్ దిగ్గజం ఒరాకిల్ వ్యవహరించిన తీరు ప్రస్తుతం ఐటీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మార్చి 31న దాదాపు 30 వేల మంది ఉద్యోగులకు ఉదయం 6 గంటలకే టెర్మినేషన్ మెయిల్స్ పంపించి షాక్ ఇచ్చింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఈ భారీ కోతలు విధించడం గమనార్హం. కంపెనీ తన పెట్టుబడులను ఏఐ డేటా సెంటర్ల వైపు మళ్లించడమే ఇందుకు ప్రధాన కారణం. ఇక డిస్నీ కొత్త సీఈఓ జోష్ డి అమారో సైతం తన బాధ్యతలు చేపట్టిన ఒక్క నెలలోనే స్టూడియోలు, ఈఎస్‌పీఎన్ విభాగాల్లో ఉద్యోగుల తొలగింపులూ మొదలుపెట్టారు. నిజానికి చాలా కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగాలు పోతున్నాయని అంటున్నా ఇది కొంత వరకు ఖర్చుల కోత కోసం ఆడుతున్న నాటకం అని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలు ఉండాలంటే ఏఐ టూల్స్‌పై పట్టు సాధించడం ఏకైక మార్గంగా చెబుతున్నారు. ఒకవైపు కంపెనీలు లేఆఫ్స్ ప్రకటిస్తూనే మరోవైపు వేల సంఖ్యలో ఉద్యోగ ప్రకటనలు చేస్తుండడం గమనార్హం. వీటిని ఘోస్ట్ జాబ్స్ గా చెబుతున్నారు. అంటే నిజానికి ఆ ఉద్యోగాలు భర్తీ చేయరని, కంపెనీ ఇంకా వృద్ధి చెందుతోందని ఇన్వెస్టర్లను నమ్మించేందుకు ఇలా చేస్తున్నారని ఐటీ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారి. ఇది నిరుద్యోగులను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. సజీవ భాషలు నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. యాస, మర్యాదపూర్వక సంభాషణా స్వరాలు మెల్లగా అనుభవంతో అలవడతాయి. యంత్రం వీటిని నమోదు చేయగలదు. కానీ అది మనిషి కాదు కదా! కనుక అది మన మాటల లయలో పాల్గొనలేదు. వినడం, అర్థం చేసుకోవడం, తగిన విధంగా ప్రతిస్పందించడం నిరంతర తర్ఫీదు, ఇదే నిజమైన భాషా ప్రావీణ్యత సాధనా మార్గం. కొన్ని దశాబ్దాలుగా పట్టణీకరణ జోరందుకున్నది. ఆంగ్ల మాధ్యమ కాన్వెంట్ చదువులు విస్తృతంగా పెరిగాయి. ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే ఇప్పుడు ఇంగ్లిష్ తప్పని సరైంది. నేడు ఏ భాషనైనా ఏఐ పరికరాల సాయంతో అనువదించడం చాలా సులువైంది. కష్టం లేకుండా చేస్తున్నది టెక్నాలజీ. ఇదే పెనుముప్పు కలిగించే అవకాశం ఉన్నది. భాష నేర్చుకోవలసిన అవసరం లేదనే భావన మనలో ఏర్పరుస్తున్నది. అందుకే టెక్నాలజీని నేర్పుగా వాడాలని భాషా శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. భాష నేర్వడం అంటే పదవినియోగం, శ్రద్ధగా వినడం, జవాబు చెప్పడం, చదవడం, రాయడం మాత్రమే కాదు, సాంస్కృతిక సందర్భం గుర్తెరగాలి. ఇది సామాజిక సంబంధాలను నిలిపే సాధనం. కానీ వ్యక్తిత్వ ఎదుగుదలకు సోపానం. నూతన ఆలోచనా ప్రపంచాలను చేరువచేసే మార్గం. భాష నెమ్మదిగా వంటబడుతుంది. ఇలా నేర్చుకోవడంలో భావోద్వేగం, మానవతలు మిళితమై ఉంటాయి. ఇదే నిజమైన భాషా పండిత్య సాధనకు సోపానం. దీర్ఘకాల ప్రయత్నంతోనే భాషా పటిమ పట్టుబడుతుంది. ఈ సాధనే భాష సజీవంగా నిలిచి వెలిగేలా చేస్తుంది. సైన్స్ ఫార్ములా తెలుసుకోవడం ఓ వియుక్త నైపుణ్యం. మాట్లాడటమే భాష. మాటలో, నవ్వులో, స్వరంలో అనేక భావాలుదాగి ఉంటాయి. ఆలోచన చెప్పడంలో పొరపడి, జాగ్రత్తగా దిద్దుకుంటాం. ఇవి అన్నీ చిన్న చిన్న విషయాలు అనిపిస్తాయి. ఇవి తీపి, చేదు అనుభూతులు కలిగిస్తాయి. అమెరికాలో జరుగుతున్న భారీ లేఆఫ్స్ ప్రభావం భారత్‌లోని ఆఫ్‌షోర్ సెంటర్లపైనా పడుతోంది. అమెరికాలో ఒక ఉద్యోగం పోతే భారత్‌లో 3-4 ఉద్యోగాలపై ఆ ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్‌లోని సర్వీస్ బేస్డ్ కంపెనీలపై ఉంటుంది.

# అక్షర నిఘంటువు.. నిత్య చైతన్యశీలి మహామహోపాధ్యాయ రవ్వా శ్రీహరి"

**"ఆధునిక నిఘంటు నిర్మాణ వైతాళికుడు: రవ్వా శ్రీహరి సాహిత్య ప్రస్థానం"**

ఆధునిక తెలుగు భాషా పరిణామ క్రమంలో నిఘంటువు అనేది కేవలం పదాల కూర్పు మాత్రమే కాదు, అది ఒక జాతి చైతన్యానికి, సంస్కృతికి మరియు ఆ భాషా నిర్మాణానికి పటిష్టమైన ఆధారం. భాషా సౌధానికి నిఘంటువు పునాది వంటిదైతే, ఆ పునాదిని శాస్త్రీయ దృక్పథంతో, పరిశోధనాత్మక పటిమతో నిర్మించిన మహనీయుడు మహామహోపాధ్యాయ ఆచార్య రవ్వా శ్రీహరి. తెలంగాణ మట్టిలో పుట్టి, సంస్కృతాంధ్ర భాషా సాహిత్యాల్లో అసాధారణ పాండిత్యాన్ని గడించి, ఆధునిక తెలుగు నిఘంటు నిర్మాణ శాస్త్రానికి నూతన దిశానిర్దేశం చేసిన ఆయన కృషి తెలుగు సాహిత్య చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించ దగినది. 1943 సెప్టెంబరు 12న నాటి నల్లగొండ జిల్లా, నేటి యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలో ఒక సామాన్య చేనేత కుటుంబంలో జన్మించిన శ్రీహరి గారి జీవన ప్రయాణం అత్యంత స్ఫూర్తిదాయకమైనది. బాల్యంలోనే మాతృ వియోగాన్ని పొంది, అనేక ఆర్థిక సామాజిక ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, విద్య పట్ల ఆయనకున్న అచంచలమైన తపన ఆయనను సరస్వతీ పుత్రుడిగా నిలబెట్టింది. సురవరం ప్రతాపరెడ్డి, ఎం. నరసింగరావుల వంటి మహనీయుల ప్రోత్సాహం, గురువు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి మార్గదర్శకత్వం ఆయనలోని పాండిత్యాన్ని సానబెట్టాయి. యాదగిరి లక్ష్మీనృసింహ సంస్కృత విద్యాపీఠంలో ప్రారంభమైన ఆయన విద్యాభ్యాసం, తదనంతరం హైదరాబాద్‌లోని సీతారాంబాగ్ సంస్కృత కళాశాలలో శఠకోప రామానుజాచార్యులు, ఖండవల్లి నరసింహశాస్త్రి వంటి దిగ్గజాల వద్ద మహాభాష్యాంతం వ్యాకరణ శాస్త్ర అధ్యయనంతో పరిపూర్ణమైంది. సంస్కృత వ్యాకరణ సంప్రదాయంపై ఆయనకు ఉన్న అపారమైన పట్టు, తెలుగు పదనిర్మాణ శైలిపై ఉన్న లోతైన అవగాహన ఆయనను ఒక విశిష్ట భాషావేత్తగా తీర్చిదిద్దాయి.?రవ్వా శ్రీహరి పాండిత్యం కేవలం ఒక భాషకు పరిమితం కాలేదు; సంస్కృతం మరియు తెలుగు అనే రెండు ప్రధాన భాషల అంతస్సంబంధాలను ఆయన మౌలికంగా విశ్లేషించారు. సంస్కృతంలోని ధాతువులు, ఉపసర్గలు, విభక్తులు తెలుగు పద నిర్మాణంలో ఏ విధంగా భాగమవుతాయో, వాటి ప్రభావం వల్ల తెలుగు పద సంపద ఎలా రూపాంతరం చెందిందో ఆయన తన నిఘంటు రచనల ద్వారా శాస్త్రీయంగా నిరూపించారు. సాధారణంగా నిఘంటు కర్తలు పదానికి అర్థాన్ని మాత్రమే వివరిస్తారు, కానీ శ్రీహరి ఆ పదము ఏ కాలంలో పుట్టింది, ఏ సందర్భంలో వాడుకలోకి వచ్చింది, కాలక్రమంలో దాని అర్థంలో వచ్చిన మార్పులేమిటి అనే అంశాలను పరిశోధనాత్మకంగా వివరించేవారు. ఆయన నిఘంటువులు జీవంతమైన భాషా పత్రాలుగా వెలుగొందడానికి ప్రధాన కారణం ఆయన అనుసరించిన ఈ చారిత్రక, భాషాశాస్త్ర పద్ధతే. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్య బిరుదురాజు రామరాజు పర్యవేక్షణలో 'భాస్కర రామాయణం'పై ఆయన చేసిన పరిశోధన తెలుగు సాహిత్య విమర్శలో ఒక మైలురాయిగా నిలిచింది. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సుదీర్ఘకాలం బోధన, పరిశోధనలు నిర్వహించి, ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడిగా అత్యున్నత బాధ్యతలు చేపట్టిన ఆయన, తెలుగు భాషా వికాసానికి వ్యవస్థాగతమైన పునాదులు వేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణల విభాగంలో ఎడిటర్-ఇన్-ఛార్జ్‌గా ఆయన చేసిన సేవలు ఆధ్యాత్మిక సాహిత్య ప్రచారానికి ఎంతో తోడ్పడ్డాయి. భాషా శాస్త్రపరమైన దృష్టితో చూస్తే, రవ్వా శ్రీహరి రచనలు శబ్దశాస్త్రం, రూపశాస్త్రం మరియు అర్థశాస్త్రాల సమాహారం. పదాల ఉచ్చారణలో చోటుచేసుకునే మార్పులు, ప్రాంతీయ మాండలిక భేదాలు, వివిధ సామాజిక వర్గాల వాడుకలో ఉండే పద సంపదను ఆయన గౌరవించారు. ఆయన నిఘంటువులలో గ్రాంథిక భాషా సౌందర్యం ఎంతటి ప్రాధాన్యం పొందిందో, మాండలిక పదాలూ అంతే గౌరవాన్ని పొందాయి. ముఖ్యంగా తెలంగాణ మాండలికంలోని నుడికారాలను, పల్లె ప్రజల నోళ్లలో నానిన పదాలను సేకరించి వాటికి శాస్త్రీయ వివరణ ఇవ్వడంలో ఆయన అగ్రగణ్యులు. సంస్కృత ప్రభావం అనివార్యమైన తెలుగు భాషలో, అచ్చతెలుగు లేదా దేశ్య పదాల ఉనికిని కాపాడవలసిన అవసరాన్ని ఆయన గుర్తించారు. అందుకే ఆయన నిఘంటువులు కేవలం పండితులకే కాక, సామాన్య పాఠకులకు, విద్యార్థులకు మరియు ఆధునిక పరిశోధకులకు మార్గదర్శక గ్రంథాలుగా మారాయి. క్లిష్టమైన వ్యాకరణాంశాలను సైతం సరళమైన శైలిలో వివరించడం ఆయన ప్రత్యేకత. ఈ స్పష్టత మరియు సరళత వల్లే ఆయన నిఘంటువులకు విశేషమైన ప్రజాదరణ లభించింది. పండిత ప్రకాండుల ప్రశంసలతో పాటు సామాన్య భాషా ప్రేమికుల ఆదరణను పొందడం అరుదైన విషయం, అది శ్రీహరి గారి విషయంలో సాధ్యమైంది.?ఆధునిక కాలంలో ఆంగ్ల భాషా ప్రభావం పెరిగి, తెలుగు పద సంపద క్రమంగా కనుమరుగవుతున్న నేపథ్యంలో శ్రీహరి కృషి ఒక రక్షణ కవచంలా నిలిచింది. భాషా సంరక్షణ అనేది కేవలం భావోద్వేగ పూరితమైన నినాదం కాకూడదని, అది శాస్త్రీయమైన నిఘంటు నిర్మాణంతోనే సాధ్యమని ఆయన నమ్మారు. ఆయన రూపొందించిన నిఘంటువులు భవిష్యత్ తరాలకు తెలుగు భాషా వారసత్వాన్ని అందించే అక్షర నిధులు. సాహిత్య పరంగా కూడా ఆయన సేవలు ప్రశంసనీయమైనవి; ప్రాచీన కవులు ఉపయోగించిన క్లిష్టమైన పద ప్రయోగాలలోని సౌందర్యాన్ని, భావ వ్యక్తీకరణలోని నైపుణ్యాన్ని విశ్లేషిస్తూ ఆయన రాసిన వ్యాసాలు సాహిత్య విమర్శకు కొత్త ఊపిరిని పోశాయి. భాషా శాస్త్రం మరియు సాహిత్యం అనే రెండు విభాగాలను సమన్వయ పరచడం ద్వారా ఆయన ఒక సమగ్ర పండితుడిగా గుర్తింపు పొందారు. కేవలం పదాల అర్థాలు సేకరించడమే కాకుండా, వాటి వెనుక ఉన్న సంస్కృతిని, చరిత్రను వెలికితీయడం ఆయన పరిశోధనలోని వైశిష్ట్యం. 2023 ఏప్రిల్ 21న ఆయన భౌతికంగా మనకు దూరమైనా, ఆయన నిర్మించిన నిఘంటు సామ్రాజ్యం తెలుగు భాష ఉన్నంత కాలం సజీవంగానే ఉంటుంది. నిజానికి రవ్వా శ్రీహరి ఒక నిఘంటుకర్త మాత్రమే కాదు, ఆయన ఒక భాషా విప్లవకారుడు. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే ఆధునికతను ఆహ్వానించిన సమన్వయకర్త. ఆయన జీవితం నేటి తరం పరిశోధకులకు ఒక పాఠం. ఒక సామాన్య నేపథ్యం నుండి వచ్చి, కేవలం తన మేధస్సుతో, కఠోర శ్రమతో మహామహోపాధ్యాయుడిగా ఎదగడం సామాన్యమైన విషయం కాదు. ఆయన నిఘంటువుల్లోని ప్రతి అక్షరం తెలుగు భాషా పరిరక్షణ పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని చాటుతుంది. భాషా వికాసమంటే కేవలం కొత్త పదాలను సృష్టించడం కాదు, ఉన్న పద సంపదను పదిల పరుచుకుంటూ, మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా భాషను మలచు కోవడమని ఆయన నిరూపించారు. తెలుగు భాషాభిమానులు, సాహిత్యకారులు, పరిశోధకులు ఎవరైనా సరే శ్రీహరి రచనలను ఆశ్రయించకుండా తెలుగు భాషాధ్యయనాన్ని పరిపూర్ణం చేయలేరు. అటువంటి మహోన్నత భాషావేత్త కృషీవలత్వాన్ని స్మరించుకోవడం మనందరి బాధ్యత. ఆధునిక తెలుగు నిఘంటు నిర్మాణానికి శాస్త్రీయ పునాది వేసిన ఈ మహనీయుడి సేవలు చిరస్మరణీయమైనవి. భాషా చైతన్యం ఉన్నంత కాలం, తెలుగు పదం వెలుగుతున్నంత కాలం రవ్వా శ్రీహరి గారి పేరు నిఘంటువులలో సజీవంగా ప్రకాశిస్తూనే ఉంటుంది. తెలుగు జాతి గర్వించదగ్గ ఈ భాషా తపస్వి సేవలను గౌరవించడం అంటే మన భాషను మనం గౌరవించు కోవడమే. ఆయన అందించిన స్ఫూర్తితో తెలుగు భాషా వికాసానికి మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉంది. తెలుగు పదాల పొదరిల్లులో ఆయనొక అక్షర శిఖరం. ఆ శిఖరపు వెలుగులో తెలుగు భాషా ప్రయాణం నిరంతరాయంగా సాగుతూనే ఉండాలి.

## అసమాన మేధావి.. శకుంతలా దేవి

ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసిద్ధులు. శతాబ్దంలో ఆమెకు ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురాలిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి. శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 --ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరిష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసుకున్నారు. బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించబడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్యలను పరిష్కరించడంలో నిపుణురాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యాలయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశానికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎనిమిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాలయంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాలమేధావిగా గుర్తించారు. శకుంతలాదేవి 1960లో కోల్ కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వరలోనే విడిపోయింది. అయితే ఈ ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేరకంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయపడింది. 1977 లో ది వరల్డ్ ఆఫ్ హోమోసెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. అమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యాలను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వేషించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు. మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సముచితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు. శకుంతలా దేవి తమ గణిత ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో పర్యటించారు. ఆమె తన తండ్రితో కలిసి 1944 లో లండన్‌కు వెళ్లారు. ఆమె 1950 లో ఐరోపా పర్యటన 1976లో న్యూయార్క్ నగరంలో ప్రదర్శనలు ఇచ్చారు. 1988 లో, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో విద్యా మనస్తత్వ శాస్త్రం ప్రొఫెసర్ ఆర్థర్ జెన్సన్ వద్ద అధ్యయనం చేయటానికి ఆమె వెళ్లారు. ఆర్థర్ జెన్సెన్ స్వయంగా శకుంతలా దేవి గణిత ప్రతిభను పరిశీలించి అవాక్కయ్యారు. 1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కోవడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు.

సూర్య

బుధవారం 22 ఏప్రిల్ 2026

## ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తలసేమియా వెల్ఫేర్ సొసైటీ కాసర్ల శ్రీనివాస్



**మంచిర్యాల,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మే8న జరిగే ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని తలసేమియా వ్యాధిపై ప్రజలకు అవగాహన పెంచేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి,గిరిజన ప్రాంతాల్లో తలసేమియా వ్యాధి రోజురోజుకు పెరుగుతున్నందున దీన్ని అరికట్టడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ వ్యాధి నియంత్రణలో ప్రభుత్వాల పాత్ర కీలకమని,తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని,కరపత్రాలు, వాల్ పోస్టర్లు,హోర్డింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఎయిడ్స్ ప్రచారం తరహాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాల స్థాయిలో ప్రభుత్వ అధికారులు,వైద్య సిబ్బంది,స్వచ్ఛంద సంస్థలు,విద్యార్థులు భాగస్వామ్యంతో ర్యాలీలు, ఊరేగింపులు,అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు.మే 8న ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించి,ఈ వ్యాధి నియంత్రణకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వాలను కాసర్ల శ్రీనివాస్ కోరారు.

## మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి ఆదేశాల మేరకు




## బెల్లంపల్లిలో స్పెషల్ డ్రైవ్

**బెల్లంపల్లి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** ఇన్‌చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది.ఈ సందర్భంగా సంగీత మొబైల్ షాప్ ముందు చెత్త వేయడం గమనించి ముస్తఫ్ అనే వ్యక్తికి రూ.5వేలు జరిమానా విధించారు. కావున బెల్లంపల్లి పట్టణంలోని అన్ని దుకాణ యజమానులు గమనించాలని,షాపుల ముందు చెత్త ఇష్టానుసారంగా వేయరాదని తెలిపారు.నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో మునిసిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి మునిసిపాలిటీ కమీషనర్ హెచ్చరించారు.

## సమాచారం ఇవ్వని అధికారులపై చట్ట ప్రకారంగా శిక్షలు అమలు చేస్తే,చట్టం గాడిలో పడుతుంది..

ప్రముఖ ఆర్.టి.ఐ కార్యకర్త అందె రఘు



**ఉప్పల్,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తున్న అధికారులపై చట్టపరమైన శిక్షలు అమలు చేసినప్పుడే చట్టం గాడిలో పడుతోందని ప్రముఖ ఆర్టిఐ కార్యకర్త అందే రఘు పేర్కొన్నారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సమాచార హక్కుచట్టానికి కార్యకర్తగా 2012 సంవత్సరం నుండి చేస్తున్నానని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర శాఖల్లో కొన్ని వేల ధరకాస్తులు చేసినట్లు పేర్కొన్నారు.ఏ అధికారికి అయిన చట్టం అంటే గౌరవం లేదు,భయం అంతకన్నా లేదని స్పష్టం చేశారు.చాలా మంది అధికారులు12 ,15పేజీల సమాచారం ఇవ్వడానికి జీరాక్సుల ఖర్చు నిమిత్తం 25వేల రూపాయలు చెల్లించాలని సమాధానం చెబుతున్నారన్నారు. చాలా వరకు దరఖాస్తులు సమాచార కమిషనర్ల వరకు వెళ్ళాయని, సమాచారం.ఈవ్వని నిందితులకు శిక్ష పడింది లేదని, ఒకవేళ శిక్ష పడినా అమలు అయింది లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవేళ జరిమాన వేసిన వారు కట్టింది లేదన్నారు. భారతదేశంలో ప్రజలకు అత్యంత ఉపయోగక రమైన, శక్తివంతమైన చట్టంగా ఉద్దేశించి రూపొందించిన చట్టం ఇప్పుడు అది అత్యంత విఫలమైన చట్టంగా ప్రజలూ చెబుతున్నారు. సమాచార హక్కు19(1)ప్రకారం ఇది ప్రాధమిక హక్కులో భాగమని,సమాచారం ఇవ్వని అధికారులపై శిక్షలు అమలు చేయాలని,అప్పుడే చట్టం గాడిలో పడుతుందని ప్రముఖ ఆర్.టి.ఐ కార్యకర్త అందె రఘు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వెన్నభరత్ కుటుంబానికి గుడిపుడి నవీన్ రావు పరామర్శ..





**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన వెన్నభరత్ అనారోగ్యంతో మృతి చెందగా,ఇట్టి విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు మరిపెడ పట్టణంలోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వెన్న భరత్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.భారత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.గుడిపూడి నవీన్ రావు వెంట నాగరాజు,సుధాకర్,కుటుంబరావు తదితరులు ఉన్నారు.

## తప్పుడు తూనికలు వేస్తే లైసెన్సులు రద్దుచేసి,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం..

చేపల మార్కెట్,చికెన్ సెంటర్ లో ఆకస్మిక తనిఖీ చేసిన తునికల కొలతల ఇన్స్పెక్టర్ సుభాష్



**ఖమ్మం,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో నిత్యం వ్యాపార సముదాయం కలిగిన ప్రాంతాలు కూరగాయ దుకాణాలు,చేపల మార్కెట్,చికెన్ సెంటర్లో తప్పుడు తూనికలు నిర్వహిస్తున్నారని సమాచారం తెలుసుకున్న తునికల కొలతల ఇన్స్పెక్టర్ సుభాష్,తమ సిబ్బందితో కల్లూరులోని దుకాదాలలో కాంటాలు పరిశీలించడం జరిగింది.తప్పుడు కాంటాలు నిర్వహిస్తే దుకాణాలను సీజ్ చేసి మీపై క్రిమినల్ కేసులు నమో చేస్తామని హెచ్చరించారు ఇక నుండి ప్రతి నెలలో కాంటాలు తనిఖీలు నిర్వహించటం జరుగుతుందని,తప్పుడుకాంటాలు నిర్వహిస్తే మాకు సమాచారం అందించిన వారి పేర్లు రహస్యంగా ఉంచుతామని తెలియజేశారు.కల్లూరు చాపల మార్కెట్లో అరిగిపోయిన కాంటా రాళ్ళను చూసి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటువంటి రాళ్లు మళ్లీ కనిపిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## మాజీ సర్పంచ్ బానోత్ మనోహర్ కు పితృవియోగం..

పాడె మోసిన ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్



**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మరిపెడ మండలం నీలికుర్తి ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బానోత్ మనోహర్ తండ్రి మాజీ సర్పంచ్ బానోత్ బిక్యానాయక్ మృతి చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ స్వగ్రామమైన రేఖా తండాకు వెళ్లి బిక్యానాయక్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సర్పంచ్ మాజీ సర్పంచ్ బానోత్ మనోహర్,రేఖాతండా సర్పంచ్ బానోత్ పార్వతి మనోహర్, లతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ పాల్గొని పాడె మోసి అందరితో కలిసి ముందుకు సాగారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ రవి,నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు

## సమ్మర్ కోచింగ్ క్యాంప్‌కు పిఈటీల నుంచి దరఖాస్తుల ఆహ్వానం..

**మందమర్రి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్‌కు అర్హత గల పిఈటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్)సిహెచ్. అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మందమర్రి ఏరియా డబ్ల్యూపిఎస్&జిఏ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈక్యాంప్‌లో పాల్గొనడానికి అర్హత కలిగిన పిఈటీలు, అలాగే నేషనల్,స్టేట్ లెవెల్ క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ రామకృష్ణాపూర్, సోమగూడెం, బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతాల్లో నిర్వహిస్తామని,అర్హత గల పిఈటీలు తమ దరఖాస్తులను ఏప్రిల్ 25వ తారీఖులోగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గల పర్సనల్ డిపార్ట్మెంట్‌లో సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9642226522 గల నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## చిన్నకొరుకొండి పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం..

సర్పంచ్ భూధాటి గీతానారపురెడ్డి

చిన్నకొరుకొండి గ్రామంలో డ్రైనేజీలకు మోక్షం..





**ఖమ్మం,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మండల పరిధి చిన్న కోరుకొండి గ్రామం లో గ్రామ మహిళా సర్పంచ్ భూదాటి గీతానారపరెడ్డి విశ్రాంతి ఉద్యోగి ప్రముఖులు,సిఈ గుజ్జు చిన్నపుల్లాదాస్, ఉపసర్పంచ్ రెడ్డి సుబ్బారా వు,గ్రామస్తుల చొరవతో గ్రామంలో ఆర్ అండ్ బి నాన్ ప్లాన్ నిధులతో సుమారు రూ.కోటితో 400 మీటర్లు ఆర్లపాడు బిటీ రోడ్డు నుండి మధిర వెళ్ళే రోడ్డు వరకు ఈ పనులను ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ భూదాటి గీతానారపరెడ్డి తెలిపారు.అందులో భాగంగా మంగళవారం జేసిబీ సహాయంతో కాంక్రీట్ వేయుటకు సైడ్ డ్రైనేజీల కొరకు పునాదులు తీపిస్తున్నారు.గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే మాముఖ్య ఉద్దేశ్యం అని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగి కుమ్మరి రామారావు వైస్ ప్రెసిడెంట్,రెడ్డి సుబ్బారావు,ఆర్ అండ్ బి అధికారులు గ్రామ సెక్రెటరీ మహేష్,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురై వ్యక్తి మృతి..



**మందమర్రి,ఏప్రిల్21(సూర్యరేఖ)** వడదెబ్బకు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలో మంగళవారం వెలుగు చూసింది. పట్టణంలోని శాంతినగర్ లో నివాసం ఉండే బండారి రాజేష్ గౌడ్(44)మంచిర్యాలలోని షాపింగ్ మాల్ లో సేల్స్ మెన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. రోజు వారి విధుల్లో బాగంగా ఈ నెల 19న విధులకు హాజరై ఇంటికి వచ్చే క్రమంలో అస్వస్థతకు గురయ్యారు. గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా పరీక్షించిన వైద్యులు వడదెబ్బకు గురయ్యాడని మెరుగైన వైద్య సేవల కోసం వరంగల్ ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు వృద్ధ తల్లిదండ్రులు ఉన్నారు .కుటుంబ పెద్ద దిక్కు చనిపోవడంతో ఆకుటుంబం విలపించిన తీరు పలువురిని కలిచి వేసింది.బాధిత కుటుంబాన్ని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ పరామర్శించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, కాంటాలు మరిచారు..అయోమయంలో రైతులు

ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడు బాగుపడలేదు..

ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోలును వేగవంతం చేయాలి..



**ఖమ్మం,ఏప్రిల్21 (సూర్యరేఖ)** తల్లాడలో రైతులతో కలిసి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కరుణాకర్ రెడ్డికి అందించారు.అనంతరం సొసైటీ కార్యాలయం వద్ద ధాన్యం బస్తాలను ఆయన పరిశీలించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఆయన ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్,పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు,మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఈసూబ్,దగ్గుల శ్రీనివాసరెడ్డి,గ్రామ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచు తూము శ్రీనివాసరావు ,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్లోని రూ.కోటితో నిర్మించిన అజమత్ నగర్ కల్వర్టు,రోడ్ పనులు పూర్తి..

## 15 రోజుల్లో అందుబాటులోకి తెస్తాం

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్,ఏప్రిల్ 21(సూర్యరేఖ):** చిల్కానగర్ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో ఇరిగేషన్ నాలాపై రూ. 1కోటితో నిర్మించిన కల్వర్టు పనులు,రెండు వైపుల సీసీ రోడ్ పనులు పూర్తయ్యాయని 15 రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తేస్తామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పూర్తయిన కల్వర్టు వద్ద రోడ్ పనులను పర్యవేక్షిస్తూ కల్వర్టు నుండి కిందికి దిగే రెండు వైపుల సిసి రోడ్డు పనులను కూడా పూర్తి అయ్యాయని క్యూరింగ్ నిమిత్తం15 రోజులలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈకల్వర్టు నిర్మాణం వలన సికింద్రాబాద్ వైపు నుండి కళ్యాణ్ పురి మీదుగా చిల్కానగర్,బోడుప్పల్ కి వెళ్లే ప్రజలకు,కాలనీ ప్రజలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఆ ఉద్దేశంతోనే ఈ కల్వర్టు,సిసి రోడ్డు పనులను పూర్తి చేశామని అన్నారు.ఉప్పల్ కారిడోర్ పనుల సమయంలో బోడుప్పల్,చిలుకానగర్ కు వెళ్లే ప్రజలకు ఈకల్వర్టు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి, కొక్కొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణ గౌడ్,బంటిగౌడ్,శ్యామ్,ఆజాద్,శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అతిశేష్ రాథోడ్, విసాసత్ ఎన్క్లేవ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, గోపాల్ రావు,హనుమంతురావు,దామోదర్, శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా అమలు చేయాల్సిందే..

## వ్యకాస నేత నాగేశ్వరరావు..

## వీబీజీ రాంజీతో పనికి దూరమవుతున్న పేదలు

## ఉపాధి పని ప్రదేశాలలో వ్యకాస సర్వే..



**కారేపల్లి ఏప్రిల్ 21(సూర్య రేఖ)** భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటూ ఆశ చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భరోసా కల్పించడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు.మంగళవారం సింగరేణి మండలంలో ఉపాధి పని నిర్వహిస్తున్న ప్రదేశాలలో వ్యకాస సర్వే నిర్వహించింది.ఈ సందర్భంగా వ్యకాస నేత కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ...ఉపాధి హామీ జాబ్‌కార్డులు కలిగి భూమిలేని,22లక్షల మంది వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా అమలు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.అధికారంలోకి వచ్చిన ఏడాదికి అరకొరగా అమలు చేశారని విమర్శించారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వీబీజీ రాంజీ తో పేదలు ఉపాధి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ లో ప్రతి సారీ నిధులు తగ్గించుకుంటూ వస్తుందని,మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు పరచి,విబిజీరాంజీ బిల్లుగా మార్పు చేసి కేంద్రం 60 శాతంనిధులు విడుదల చేసి మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరాయించాలని చెప్పటం సరి కాదన్నారు. యూపీఏ-1ప్రభుత్వం 2005లో చేసిన చట్టాన్ని యధార్థంగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎండల వేడి తీవ్రతతో ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నారని,పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో పద్ధతిని ఎత్తివేయాలన్నారు.పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులను వెంటనే విడుదల చేయాలని,పని ప్రదేశంలో టెంటు,మంచినీళ్లు మెడికల్ కిట్టు తదితర వసతులు కలిపించాలన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధి హామీ పని ప్రదేశాల్లో చేపట్టిన సర్వేలో వెలుగులోకి వచ్చిన సమస్యలనీ పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.ఈ సర్వే కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్ష కార్యదర్శులు యనమనగండ్ల రవి,కేసగాని ఉపేందర్,నాయకులు పాసిని నాగేశ్వరరావు,చల్లా మల్లమ్మ,షేక్ సైదులు, కరపటి అరుణ, శ్రీమద్దెల నాగయ్య, అన్నారపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..


రెండోసారి అధ్యక్షుడిగా కాలం శ్రీనివాస్ రెడ్డి ఎన్నిక..

ప్రధానకార్యదర్శిగా ఐనాల మహేష్,కోశాధికారిగా చల్లా హరిష్..



**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నికైంది. మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో మరిపెడ వ్యవసాయ అధికారి వీరాసింగ్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.మరిపెడ మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కాలం శ్రీనివాసరెడ్డి రెండో సారి ఎన్నిక కాగా,ప్రధాన కార్యదర్శిగా ఐనాల మహేష్,కోశాధికారిగా చల్లా హరిష్,ఉపాధ్యక్షులుగా బాల్ని మాణిక్యం,జడల సురేందర్,సహాయ కార్యదర్శులుగా ఉప్పల కృష్ణమూర్తి,ప్రశాంత్,సభ్యులుగా గడ్డం రమేష్ రెడ్డి,ఎం.అశోక్, గొంద్రాల ప్రసాద్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు,కోశాధికారి మాట్లాడుతూ...మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బలహన్‌పూర్ గ్రామంలో పాఠశాల కోసం ఆందోళన తక్షణమే ఏర్పాటు చేయాలని సిపిఐ డిమాండ్



**బెల్లంపల్లి,ఏప్రిల్21(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని బలహన్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో గిరిజన ఆదివాసీ పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో సుమారు 50కుటుం బాలు నివసిస్తుండగా,పాఠశాలకు వెళ్లే విద్యార్థులు 20మంది ఉన్నప్పటికీ విద్యా సదుపాయం లేకపోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో 2002వరకు మర్రి చెట్టు కిందనే పాఠాలు నిర్వహించబడగా,ఆ తర్వాత పాఠశాలను ఎత్తివేయడం వల్ల పిల్లలు చదువుల కోసం రోజూ 3కిలోమీటర్ల దూరంలో ఉన్న రేచిని గ్రామానికి కాలినడకన వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.కొంతమంది చిన్నారులు దూరం కారణంగా చదువును మానేసి తల్లిదండ్రులతో పాటు వ్యవసాయ పనులకు వెళ్లడం ఆందోళన కలిగిస్తోంది. పిల్లలు ఇంటి నుంచి బడికి వెళ్లి తిరిగి వచ్చేంతవరకు తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారని గ్రామస్థులు చెబుతున్నా రు. విద్య హక్కు అందకుండా ఉండటం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. ఈ సమస్యపై స్పందించిన సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ...వెంటనే సంబంధిత అధికారులు స్పందించి బలహన్‌పూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధులు కూడా ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి..



**కామారెడ్డి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గంలోని గర్గుల్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రధాన కార్యదర్శిడ కమిషనర్ శ్రీస్టీఫెన్ రవీంద్ర,ఐపీఎస్ గ్రామంలోని ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ మరియు గోకుల్ తాండా పీపీసీ,లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి,ప్యాడీ కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించారు.ప్యాడీ కొనుగోలులో భాగంగా పని చేస్తున్న అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని,అలాగే రైతులకు చెల్లింపులు త్వరగా జరగేందుకు ఒపమ్స్ టాబ్లెట్లలో నమోదులను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 35,300 మెట్రిక్ టన్నుల ప్యాడీ కొనుగోలు జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్,జిల్లా సివిల్ సప్లైస్ అధికారి,డీఎం(సివిల్ సప్లైస్), డిఆర్డిఓ,డిసిఓ, డిలీమో, ఏడి(మార్కెటింగ్)మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ఎంటినగర్ చెరువులోని నీటిని తొలగించి పనులను ప్రారంభిస్తాం..

హైడ్రా,సుందరికరుణ అధికారులు





**ఉప్పల్,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** హెచ్ఎంటినగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులలో భాగంగా మంగళవారం హైడ్రా అధికారులు, సుందరీకరణ ఏజెన్సీ అధికారి యూనస్ వారి సిబ్బందితో కలిసి హెచ్ఎంటినగర్ పెద్ద చెరువు తూర్పు భాగం ఇందిరానగర్ వైపు విస్తృతంగా పర్యటించడం జరిగింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చెరువులో పూర్తిగా గుర్రపు డెక్కన్ ఉండడంతో విపరీతమైన దోమలతో నాచారం ప్రజలు అవస్థలు పడుతున్నారని,తొందరగా చెరువులో నీటిని ఖాళీ చేయాలని కోరడం జరిగింది.మరో వారం రోజుల్లో చెరువు ఖాళీ చేసే పనులు ప్రారంబిస్తామని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ...హెచ్ఎంటినగర్ పెద్ద చెరువులో నీటిని తొలగిస్తే,దోమల బెడద తగ్గుతుందని పేర్కొన్నారు.ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చెరువుతో హెచ్ఎంటినగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు వారం రోజుల్లో ప్రారంభమవుతున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్,కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండా అభివృదే లక్ష్యంగా సర్పంచ్ హిరాలాల్ ముందడుగు..




**కారేపల్లి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యం,వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం అని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు.మంచి నీటి కొరత తీర్చడానికి గాను భాగ్యనగర్ తండా 5వార్డ్ లో వేసిన మంచినీటి బోర్ కు మంగళవారం,మోటార్ బిగించి ప్రజలకు మంచినీటి సరఫరా కార్యక్రమంను వారు ప్రారంభించినారు.అందరు నీటిని పొదుపుగా వాడుకోవాలని,పక్షుల,ఇతర జీవలా కొరకు మంచినీటి పాత్రలు ఏర్పాట్లు చేయాలనీ ప్రజలకు సూచించారు,ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యురాలు జర్పులా సంధ్య,పార్టీ జిల్లా నాయకులు భీముడు నాయక్,సందీప్, సోమ్లా, గిరిప్రసాద్,ఝూంకిలాల్, పంచాయతీ సిబ్బంది హేంచంద్, రాందాస్ రమేష్, రాధా,చరణ్ మిషన్,భగీరథఆపరేటర్,తదితరులు పాల్గొన్నారు.

## బి.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామిళ్ళ మురళి



**మంచిర్యాల,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** బహుజన్ సమాజ్ పార్టీ(బి.ఎస్.పి )మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామిళ్ళ మురళి నియమకం అయ్యారు.ఈ మేరకు జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఈనియామకాన్ని బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అధికారికంగా ప్రకటించి,నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని నాయకులు ఆకాంక్షించారు.కొత్త బాధ్యతలను స్వీకరించిన రామిళ్ళ మురళి పార్టీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి కాదాసి రవీందర్,జిల్లా ఈసీ సభ్యుడు నాగుల కిరణ్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్21(సూర్యరేఖ)** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహానిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయాన్ని(చెక్కులు)కార్వాన్ నియోజక వర్గం ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ మంగళవారం పంపిణీ చేశారు.ఈ సందర్బంగా నియోజకవర్గం పరిధిలోని టోలిచౌకి ప్రాంతంలో గల పార్టీ కార్యాలయంలో 8లక్షల60వెల రూపాయల విలువగల చెక్కులను రోగులకు, సహాయకులకు అందచేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ చెప్పారు.

## పద్మశాలి సమాజాన్ని రాజకీయంగా,సామాజికంగా అణచివేయడానికి కుట్రలు..

**పద్మశాలీల జనాభాను తగ్గించి చూపిన కుల గణనపై ఆగ్రహం..**



**మంచిర్యాల,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కుల గణన నివేదికలో పద్మశాలీల జనాభాను తక్కువగా చూపించారని,తెలంగాణలో పద్మశాలి సమాజాన్ని రాజకీయంగా, సామాజికంగా అణచివేయడానికి కుట్రలు జరుగుతున్నాయని పద్మశాలి సంఘాల నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన శ్రీభక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో ఈఅంశంపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేశారు.ఈ సర్వే పూర్తిగా తప్పులతో నిండి ఉందని ఆరోపించారు.2015లో బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీల సంఖ్య సుమారు 18లక్షలుగా ఉండగా,తాజా కుల గణనలో 11,79,031గా మాత్రమే చూపించడం అన్యాయమని మండిపడ్డారు.గత 11సంవత్సరాల్లో జనాభా పెరగాల్సిన చోట తగ్గించి చూపించడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని వారు ఆరోపించారు.రాష్ట్రంలో వాస్తవానికి పద్మశాలి జనాభా 30నుండి 35లక్షల మధ్య ఉంటుందని తెలిపారు.సుమారు ఆరు లక్షల మంది ఎక్కడికి వెళ్లారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే పద్మశాలీలకు చెందిన 19ఉపకులాల వివరాలు సర్వేలో లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని విమర్శించారు.జనాభా ఎక్కువగా ఉంటే రాజకీయ ప్రాతినిధ్యం,నిధుల కేటాయింపు పెరగాల్సి వస్తుందని ,అందుకే ఉద్దేశపూర్వకంగా తగ్గించి చూపించారని ఆరోపించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో కుల గణనను తిరిగి నిర్వహించాలని బీసీ సంఘాలు,పద్మశాలి సంఘాలు డిమాండ్ చేశాయి. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో సమాజం ఏకమై న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు జంజీరల నారాయణ, కార్యదర్శి అడిచర్ల రాజేశం,కోశాధికారి పరిసె శ్రీను, నాయకులు బొడ్డున బాపురావు,దేవులపల్లి రామస్వామి, సత్యనారాయణ,సి.హెచ్. రామస్వామి,అశోక్ వేముల,ఎం.రామదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆర్చి కూల్చివేసైనా చోటే పునఃనిర్మాణం..



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్21 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గ కాకతీయనగర్ లో జిహెచ్ఎంసి అధికారుల రోడ్డు విస్తరణలో భాగంగా కాకతీయనగర్ లో కొలువైన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆర్చి కూల్చివేతను తెలుసుకొని కార్వాన్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్చార్జి ఠాకూర్ జీవన్ సింగ్ నేతలు పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాస్ బృందంతో అక్కడికి చేరుకొని పరిస్థితులను పరిశీలించడం జరిగింది.ఈ సందర్బంగా ఠాకూర్ జీవన్ సింగ్ సంబంధిత మున్సిపల్ జోనల్ కమిషనర్ ముకుందరెడ్డితో చరవాణితో మాట్లాడి రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చి వేసిన శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆర్చి పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డిని డిమాండ్ చేశారు.కార్వాన్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి పార్టీ ఇన్చార్జి ఠాకూర్ జీవన్ సింగ్ నేతలు పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనివాస్ బృందం అధికారులతో మాట్లాడుతూ... కూల్చివేసినటువంటి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆర్చి నిర్మాణాన్ని దగ్గర ఉండి ఇసుక,స్టీల్,కశీకరను తెప్పించి పునర్నిర్మాణ పని మొదలుపెట్టిం చారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ ఇన్చార్జి ఠాకూర్ జీవన్ సింగ్ తో పాటు నేహాల్ సింగ్,బజరంగదల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బిక్యానాయక్ కుటుంబానికి పెండ్లి రఘువీర్ రెడ్డి పరామర్శ..



**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం నీలికుర్తి ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బానోత్ మనోహర్ తండ్రి,రేఖ్యాతండా సర్పంచ్ బానోత్ పార్వతి మనోహర్ మామా మాజీ సర్పంచ్ బానోత్ బిక్యానాయక్ మృతి చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ రవినాయక్ మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.బిక్యానాయక్ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం,రాంపురం సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,పాక శరత్,అక్కినపల్లి వెంకట్ సాయి, భరత్,నరేష్, జనార్దన్,రాము,వెంకన్న,సత్యం,సోమయ్య,నాగరాజు,సందీప్,చంద్రు,మంగు, నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కాసిపేట్ కేజీబీవీలో విద్యార్థి ప్రతిభోత్సవం విజయవంతం..








**బెల్లంపల్లి,ఏప్రిల్21(సూర్యరేఖ)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా కాసిపేట్ కేజీబీవీ పాఠశాలలో రెండో రోజు విద్యార్థి ప్రతిభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి ఉఅధికారులు పాఠశాలను పరిశీలించి విద్యార్థుల అభ్యాస పరిస్థితులు,సదుపాయాలను సమీక్షించారు .విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి వివిధ సాంస్కృతిక ,విద్యా కార్యక్రమాలు నిర్వహించగా,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని కమిషనర్ సంపత్ రెడ్డి తెలిపారు.

## రాజకీయ లబ్ది కోసమే కాంగ్రెస్ పై దుష్ప్రచారం..

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్..**



**నిజాంపేట,ఏప్రిల్21(సూర్యరేఖ)** బిజెపి రాజకీయ లబ్ధి కోసమే మహిళా బిల్లుతోపాటు పునర్విభజన బిల్లును కూడా ప్రవేశపెట్టి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేందుకు ద్రోహం తలపెట్టిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నసీరుద్దీన్ విమర్శించారు.ఉత్తరాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన అక్కడ ఎక్కువ ఎంపీ సీట్లను పెంచి తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాల అధికారాన్ని దెబ్బతీయడం కోసం మహిళా బిల్లు పేరిట పునర్విభజన బిల్లును ఆమోదం చేయించాలని,భారీ కుట్రకు మోడీ ప్రభుత్వం పూనుకుంటే కాంగ్రెస్,ఇతర ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ఆయన తెలిపారు.కాంగ్రెస్ మహిళలకు వ్యతిరేకమంటూ దుష్ప్రచారం చేస్తున్న బిజెపి అసలు మహిళలకు రిజర్వేషన్ కల్పించిందే రాజీవ్ గాంధీ హయాంలో అన్న విషయాన్ని తెలుసుకోవాలని ఆయన చెప్పారు.ప్రతిభా పాటిల్,మీరా కుమారి వంటి మహిళలను రాష్ట్రపతి, స్పీకర్ పదవులకు ఎంపిక చేసిన ఘనత కాంగ్రెస్ దేనిని అన్నారు.ఇందిరాగాంధీ,రాజీవ్ గాంధీ,పీవీ నరసింహారావు ప్రధాన మంత్రులుగా ఉన్నప్పుడు మహిళల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన చరిత్ర కాంగ్రెస్ కు ఉన్నదని ఆయన తెలిపారు.బిజెపిని నమ్మే పరిస్థితిలలో ప్రజలు లేరని ఆయన.ఎక్కువ స్థానాలను ఉత్తరాదిలో పెంచుకోవడం ద్వారా మరోసారి కేంద్రంలో అధికారంలోకి రావాలన్న బిజెపి కుట్రలను కాంగ్రెస్ సాగనివ్వదని ఆయన స్పష్టం చేశారు.రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధానిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నసీరుద్దీన్ చెప్పారు.

## ఆరోగ్య ఉపకేంద్రంలో టీబీ పరీక్షలు..



**నిజాంపేట,ఏప్రిల్21(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో మంగళవారం డాక్టర్ సాయికృష్ణ ఆధ్వర్యంలో టీబీ పరీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక 99 రోజుల్లో భాగంగా గ్రామస్తులకు టీబీపై అవగాహన కల్పించామన్నారు.60 సంవత్సరాల పైబడి వారికి టిబి వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉందని,వీటి లక్షణాలు బరువు తగ్గడం,ఆకలి కాకపోవడం,10 నుండి 15రోజులు దగ్గుతో బాధపడుతూ ఉంటారని ఈ లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలో ఉన్న దవఖానాకు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.అలాగే ఈఎండ తీవ్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండదెబ్బ తగలకుండా ఉదయం10 గంటల లోపే పనులను పూర్తి చేసుకోని తిరిగి సాయంత్రం పనులు ప్రారంభించుకోవా లన్నారు. మధ్యాహ్నం పూట ఎండకు బయటకు వెళ్ళవద్దన్నారు.ఎండ దెబ్బ ద్వారా గుండెపోటు వచ్చే అవకాశం ఉందని,ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఇఓ రామారావు,సిహెచ్ఓ కొండయ్య,టీబీ నోడల్ వెంకటేశ్వర్లు,ఏఎన్ఎంలు అనురాధ,బాలమణి, ఆశలు అనిత,లక్ష్మి,బాలమణి, తదితరులు పాల్గొన్నారు.

## తరాలు మారినా చరిత్ర చెప్పుకోవాలి..

**సొంత ఖర్చులతో 25 సిమెంట్ బల్లలు ఏర్పాటు..**

**సర్పంచ్,భూక్యరంజిత్ కుమార్..**



**కారేపల్లి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మండల పరిధిలోని గాదెపాడు గ్రామపంచాయతీకి తన సొంత ఖర్చులతో 25సిమెంట్ బల్లలు ఏర్పాటు చేసినట్లు స్థానిక సర్పంచ్ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామస్తులు పాదాదారులు,వాక్కు చూడడానికి వీలుగా 65వేల రూపాయల సొంత ఖర్చుతో 25చిమిటి బల్లాలను గ్రామపంచాయతీలో అద్దుల వారీగా ఏర్పాటు చేశారు.ప్రజాపాలన-ప్రగతిప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీకి తాను ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో చేశానని,వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని గ్రామస్తులకు నీటిని అందిస్తున్నామన్నారు. అనునిత్యం తాను కష్టపడుతూ భవిష్యత్తు తరాలకు గుర్తుండిపోయేలా గాదెపాడును ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నన్నేబోయిన ఉపేందర్,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బస్సు ప్రయాణికుల నుంచి బంగారం చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్..17 తులాల బంగారం స్వాధీనం..





**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్21(సూర్యరేఖ)** అఫ్జల్గంజ్ పోలీసులు బంగారం చోరీ కేసును ఛేదించి,బస్సు ప్రయాణికుల నుంచి బంగారం చోరీ చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్ చేసి అతని నుండి దాదాపు 17తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని గోల్కొండ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్ తెలిపారు.కేసు వివరాలు వెల్లడిస్తూ..హైదరాబాద్లోని కొండాపూర్ కు చెందిన డాక్టర్ డి.ఎస్.కీర్తన ఈ నెల12వ తేదీ రాత్రి అనంతపురం నుండి హైదరాబాద్,కు మీనా ట్రావెల్స్ బస్సులో బయలుదేరారని,మరుసటి రోజు ఉదయం ఆమె హైదరాబాద్ చేరుకున్నాక చూసుకోగా తన బ్యాగులో ఉన్న సుమారు 20తులాల బంగారు ఆభరణాలు లాంగ్ హారం,మంగళసూత్రం,బంగారు గొలుసు,గాజులు,ఉంగరాలు చోరీకి గురైనట్లు గుర్తించి,ఆమె అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదైందన్నారు.గోల్కొండ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్ పర్యవేక్షణలో అఫ్జల్గంజ్ ఎస్హెచ్ఓ ఎన్.మోహన్ రావు,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బి.రవికిరణ్,క్రైమ్ టీమ్ సభ్యులు సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి,పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుండి చోరీ చేసిన 17తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నిందితుడి వివరాలు,నేర ప్రవృత్తి వివరిస్తూ..నిందితుడు కర్నూలు జిల్లా బుధవారపేటకు చెందిన అన్నారెడ్డి వెంకట శివారెడ్డి(35)అతను సూపర్ మార్కెట్లో సూపర్వైజర్గా పనిచేస్తున్న ఇతను,జూదం,విలాసాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించడం కోసం దొంగతనాలకు పాల్పడుతున్నాడన్నారు.ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణికులు నిద్రిస్తున్న సమయంలో వారి బ్యాగులను తనిఖీ చేసి బంగారాన్ని అపహరించడం ఇతని శైలిగా తెలిపారు.నిందితుడి నేర చరిత్ర గత కేసులు వివరిస్తూ..నిందితుడు గతంలో అనేక నేరాలకు పాల్పడ్డాడని,ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం 1టౌన్ లో,కర్నూలు 3టౌన్ లో,విజయవాడ సూర్యారావుపేటలో,కడప జిల్లాలోని వేములలో ప్రొద్దుటూర్ రూరల్ లో,కడప రూరల్ ల్లో,ప్రొద్దుటూర్ 1టౌన్ లో తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై దొంగతనం,ఇతర సెక్షన్ల కింద కేసులు నమోదై ఉన్నాయన్నారు.కేసు దర్యాప్తును గోల్కొండ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్ పర్యవేక్షణలో అఫ్జల్గంజ్ ఎస్హెచ్ఓ ఎన్.మోహన్ రావు,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బి.రవికిరణ్ మరియు క్రైమ్ టీమ్ సభ్యులు సీసీటీవీ దృశ్యాలను పరిశీలించి,పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుండి చోరీ చేసిన 17తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.కేసు ఛేధింపులో చక్కని ప్రతిభ కనబరిచి కేసును ఛేదించిన ఎస్హెచ్ఓ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్,డీఎస్ఐ వి.నరేందర్ రెడ్డి,సిబ్బందిని జె.జితేందర్,జి.శ్రీకాంత్,జి.మధుసూదన్,శ్రీకాంత్ బిడ్లా,ఎస్.ప్రియాంక,కె.శివానిలను ఉన్నతాధికారులు అభినందించి ,రివార్డుల ను ప్రకటించారు.

# మరకత శివాలయానికి వచ్చే విరాళాలు ఆలయ అభివృద్ధి వినియోగించడం జరుగుతుంది..

ఆలయ ధర్మకర్త (వెంకటేశ్వరరావు)వీడియోరావు



**శంకర్పల్లి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** దాతలు,భక్తులు ఇచ్చే విరాళాలు ఆలయ అభివృద్ధి కొరకే అని ఆలయ ధర్మకర్త(వెంకటేశ్వర రావు) వీడియోరావు అన్నారు.ఈ సందర్భంగా శంకర్పల్లి మండల పరిధిలోని చందిప్పగ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మహిమగల శ్రీబ్రహ్మసూత్ర మరకత శివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. .15రోజుల కింద దేవాదాయశాఖ వారు ఆలయానికి చెందిన ఐదు సంవత్సరాల లెక్క చూపమని నోటీసులు ఇచ్చి వెళ్లారని తెలిపారు.తాము వారిని మూడు నెలల గడువు కోరామని అడిగినట్టు చెప్పారు.ఆలయంలో ఎలాంటి దుర్వినియోగం జరగలేదని చెప్పారు. 1983లో తాను శంకర్పల్లికి వచ్చానని,మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో పురాతన ఆలయం ఉందని తెలుసుకొని 2012లో ఆలయాన్ని గ్రామస్తులతో కలిసి పున:నిర్మించామని తెలిపారు. 2018నుండి 2023వరకు చైర్మన్గా సదానందంగౌడ్ ఉన్నప్పుడు ఆలయంలో ఉన్న అర్చకులకు పనిచేసే వారికి జీతాలు కూడా ఇవ్వడానికి కష్టంగా ఉండేదని, 2020-21లో కోవిడ్ రాగ ఆ సమయంలో ఆలయానికి భక్తులు రాలేక చాలా ఇబ్బందులు పడ్డామని వాపోయారు.ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా కలిసి చందాలు వేసుకొని ప్రతి పౌర్ణమికి అన్నదానం చేసే వారిమని చెప్పారు.2024 నుండి భక్తులు పెరగడం,దాతలు ఇచ్చే విరాళాలతో ప్రతి ఆది,సోమవారాలు,పౌర్ణమికి అన్నదానం చేస్తున్నామని తెలియజేశారు. శివరాత్రి పండగకు,కార్తీక మాసంలో వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలు లేక ఉండడానికి వసతి గృహాలు లేక, భక్తులు నానా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామపంచాయతీ సహకారంతో ఎనిమిది వందల గజాలు తీసుకొని అన్నదాన సత్రం, వసతి గదులను నిర్మించామని తెలిపారు.గదుల నుండి వచ్చే రుసుమును ఆలయ అభివృద్ధికి వాడుతున్నామని పేర్కొన్నారు.ఆలయం ప్రతి ఒక్కరిదని,ప్రతి ఒక్కరూ ఆలయానికి రావచ్చని, స్వామివారికి దర్శనం,అభిషేకాలు చేసుకోవచ్చని తెలియజేశారు .స్వామివారి అభిషేకానికి టికెట్టు, అన్నదానానికి కూడా రసీదును భక్తులకు ఇస్తున్నామని పేర్కొన్నారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోరిక మేరకు లడ్డు,పులిహోర అందజేస్తున్నామని చెప్పారు .ఆలయానికి వివిధ విభాగాల నుండి వచ్చే ప్రతి రూపాయికి లెక్క ఉందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి,వైస్ చైర్మన్ శేఖర్,కోశాధికారి జనార్ధన్,మాజీ చైర్మన్ సదానందం గౌడ్,మాజీ వైస్ చైర్మన్ హన్మంతు,కమిటీ సభ్యులు దేవేందర్ రెడ్డి, సాగర్,సుధీర్ గౌడ్, లీలావతి,విట్టలయ్య,అనంతయ్య,వెంకటస్వామి, నవీన్, అర్చకులు సాయి శివ ప్రసాద్,వీరేష్ ఉన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..



**నాంపల్లి,హైదరాబాద్,ఏప్రిల్21(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని గుడిమల్కాపూర్ డివిజన్ నేతాజీనగర్ లో 33శాతం మహిళా రిజర్వేషన్ లపై చర్చ గోష్ఠి కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ కమిటీ నాయకులు కూరాకుల కృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి వ్యతిరేకం కాదని అన్నారు.కేంద్రానికి మహిళలపై చిత్త శుద్ధి ఉంటే కేవలం మహిళా రిజర్వేషన్ బిల్లును మాత్రమే ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ కట్టుబడి మద్దత్తు ఇస్తుందని,మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికి వ్యతిరేకం కాదని కూరాకుల కృష్ణ స్పష్టం చేశారు.బీజేపీ ప్రభుత్వానికి మహిళలు అంటే గౌరవం ఉందాఅని ప్రశ్నించారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశ ప్రధానిగా,రాష్ట్రపతిగా ఇతర హోదాలలో మహిళాలకు అవకాశాలు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనని అనారు.మహిళల హక్కులను స్వార్థ రాజకీయాల కోసం మహిళా రిజర్వేషన్ అంటు రాజకీయ డ్రామాలు ఆడుతుందని ఆరోపించారు.మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న తప్పుడు,దురుద్దేశపూరిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు.కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే విధంగా బీజేపీ కావాలనే పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు.వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే పార్లమెంట్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు వనజ,కార్వాన్ నియోజకవర్గం బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు షెకిలా నేతలు దుర్గా,శ్యామల ,హేమలత ,మంజు,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్





**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కస్నాతండాకు చెందిన భూక్యవీరు,సుక్కి దంపతుల కుమారుడు కళ్యాణ్,నవతల రిసెప్షన్ వేడుక నిర్వహించారు.ఈ వేడుకకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బానోతు భద్రమ్మ శీను,నాయకులు బానోతు రాజు,భూక్యా సోనేష్,బానోతు వీరభద్రం,బానోతు కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** బాలసదనం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1కోటి 34లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవననిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని ,పనులు త్వరగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63,163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళాశక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కోసం కొండగట్టులో ప్రత్యేక పూజలు..





**కామారెడ్డి,ఏప్రిల్21(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ఆధ్వర్యంలో కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం తమలపాకులు అభిషేకం ,ప్రత్యేక పూజలు,నిర్వహించారు, అనంతరం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ...జనసేన అధినేతకు పునర్జన్మనిచ్చిన కొండగట్టు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన అన్నారు.అంజన్న దీవెనలతో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన అధినేత త్వరగా కోలుకొని ప్రజల ముందుకు రావాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కామారెడ్డి నుండి నక్క మల్లేశం,చిరంజీవి,రామ్ చరణ్, ఉమ్మడి కరీంనగర్ ఇన్చార్జ్ కపిల్ మాధవ మిడిదొడ్డి, చిరంజీవి,రామ్ చరణ్,కరీంనగర్ ఇన్చార్జ్ గాలిపెల్లి కుమార్,దిలీప్ రెడ్డి,అనిల్, నాగరాజ్,రాజేష్,శ్రీను తదితరులు మెగా అభిమానులు పాల్గొనారు.

# ఉపాధ్యాయుల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించాలని చూడడం సరైనది కాదు..

ఉపాధ్యాయుల వ్యక్తిత్వ హననానికి పాల్పడితే సహించేది లేదు..

ఉపాధ్యాయులను కించపరిచే విధంగా వ్యవహరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి..

ఉపాధ్యాయ సంఘాల జేఏసి

నాయకులు కీసర రమేష్ రెడ్డి,గండి కరుణాకర్

ఉపాధ్యాయ సంఘాల జేఏసి పక్షాన ఎంఈఓ అనితా దేవికి వినతి పత్రం అందజేత..



**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** కొన్ని ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ ఉపాధ్యాయుల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించాలని చూడడం సరికాదని ఉపాధ్యాయ సంఘాల జేఏసి నాయకులు కీసర రమేష్ రెడ్డి,గండి కరుణాకర్,మాలోత్ భరత్, తల్లాడ శ్యామ్,లు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారిణి గాదె అనితాదేవికి ఉపాధ్యాయులను కించపరిచే విధంగా వ్యవహరించిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల జేఏసి పక్షాన వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...హౌస్‌హోల్డ్ సర్వేలో సెకండరీ గ్రేడ్ టీచర్స్‌ను సూపర్వైజర్లుగా నియమించడం సరైనది కాదని,దీని వలన స్కూల్ అసిస్టెంట్ల మనోభావాలు దెబ్బతింటాయని చెప్పడం సరైనది కాదని అన్నారు.2024లో నూతనంగా నియమితులైన ఎస్జిటి ఉపాధ్యాయులను ప్రొబేషనరీ పేరుతో పక్కకు పెట్టి వారికి న్యాయంగా రావలసిన డ్యూటీలను వారికి ఇవ్వనప్పుడు యస్జీటి ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతినలేదా అన్నారు.ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్స్ కొరత ఉన్న సందర్భాల్లో అదే సెకండరీ గ్రేడ్ టీచర్స్‌ను బోధన కోసం వర్క్ అడ్జస్మెంట్ పేరుతో నియమించిన సందర్భాల్లో వారి మనోభావాలు దెబ్బతినలేదా అని అప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం గమనార్హం అన్నారు.అనేక ప్రభుత్వ కార్యక్రమాల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు.అటువంటి వారిని తక్కువచేసి చిన్నచూపు చూడటం సరికాదని అన్నారు.ప్రభుత్వ విధుల నిర్వహణలో అన్ని స్థాయిల ఉపాధ్యాయులు సమాన భాగస్వాములు అనే విషయాన్ని సోదర సంఘాలు గుర్తెరగాలని తెలిపారు. ఉపాధ్యాయుల వ్యక్తిత్వ హననానికి పాల్పడిన ఉపాధ్యాయులు కూడా జూన్ 2024 క్రితం వరకు కూడా యస్జీటిలేననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. సుమారుగా70నుండి 80శాతం వరకు ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలల నుండి పదోన్నతిపై వచ్చినవారే అన్నారు. నిన్న మరిపెడ మండల విద్యాశాఖ అధికారిణి సమర్పించిన వినతిపత్రంలోనే అన్ని విషయాలు తప్పులు తడకగా రాస్తే మరి వారు విద్యార్థులకు ఏ విధమైన బోధనను అందిస్తున్నారు అని ప్రశ్నించారు.ఇకనైన ఉపాధ్యాయుల మధ్య వైషమ్యాలు సృష్టించకుండా ఉపాధ్యాయులు అందరు సమానమే అనే విషయాన్ని గుర్తెరిగితే మంచిదని పేర్కొన్నారు.భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చట్టపరమైన చర్యలకు కూడా వెనుకాడబోమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుగులోత్ శ్రీధర్,దోమల లింగన్న,యాదగిరి, వెంకటేశ్వరరావు, రామూర్తి,సందీప్,చంద్రశేఖర్, వెంకటయ్య, రమేష్,సృజన, లెనిన్, విజయ్ కుమార్, మధుబాబు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలి..








జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,ఏప్రిల్21(సూర్యరేఖ)** ప్రభుత్వ విద్యా సంస్థలు,సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల,బాలుర గురుకుల పాఠశాలలను సందర్శించి అభివృద్ధి పనులు, వంటశాలలు,మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలు ,సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించడం జరుగు తుందని మూత్రశాలలు,మెనూ అమలు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు .విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని,శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని,నాణ్యమైన విద్య బోధన చేయాలని తెలిపారు.వంటశాలలను పరిశీలించి విద్యార్థులకు ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని,తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర వస్తువులను వినియోగిం చాలని తెలిపారు.బాలికల గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులు చేస్తున్న చిత్రలేఖనం ప్రక్రియను పరిశీలించి,వారి నైపుణ్యతను అభినందించారు.చిత్రలేఖనంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు..

పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ





**మంచిర్యాల,ఏప్రిల్21(సూర్యరేఖ)** ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం.పి.కార్యాలయంలో ఏర్పాటుచేసన ప్రజావేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.పి. ఎ.భాస్కర్,జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, డి.సి.సి.ప్రతినిధి రఘునాథ్ రెడ్డి,లతో కలిసి అర్జీదారుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ...ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. రహదారులు,త్రాగునీరు,పారిశుధ్యం ఇతర సమస్యలపై తెలియజేసినట్లయితే అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని,ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా 75లక్షల మంది రైతుల కొరకు 6వేల కోట్ల రూపాయలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని,రైతు సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు.రైతు అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రైతుల వెన్నంటే ఉంటుందని తెలిపారు.రాష్ట్రంలోని మహిళల సంక్షేమం,ఆర్థిక అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని,ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వివిధ వ్యాపార రంగాలలో రాణించేందుకు రుణ సదుపాయం కల్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.అనంతరం అమృత్ భారత్ పథకంలో భాగంగా మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ప్రజాపాలనలో పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి రెండున్నర సంవత్సరాల కాలంలో జరిగిందని,పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల కొరకు నిధులు కేటాయించి క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తూ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా అమృత భారత్ పథకంలో 25 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, పనులు త్వరగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు,రైల్వేశాఖ అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆర్టీసీ సమ్మె..

సమ్మెను విజయవంతం చేయాలని ఆర్టీసీ జేఏసీ పిలుపు..



**మేడ్చల్,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** నేటి నుండి తలపెట్టిన ఆర్టీసీ సమ్మె సన్నాహక కార్యక్రమాన్ని మేడ్చల్ ఆర్టీసీ బస్ డిపోలో ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం జేఏసీ సభ్యులు మాట్లాడుతూ...నేటి నుండి జరిగే ఆర్టీసీ సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఏవైతే ఉన్నాయో ఆ హామీలు నెరవేర్చాలని,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం,కార్మిక యూనియన్ల పునరుద్ధరణ,కొత్త బస్సులు కొనుగోలు,బస్టాండ్ లో ఆధునీకరణ పనులు,కొత్తగా రిక్రూట్మెంట్ తదుపరి అంశాలపై సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు.కానీ ఇప్పటివరకు ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వంకాని ఎలాంటి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నందున సమ్మెకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టాలని లేని సందర్భంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్,శివకుమార్,ఆనంద్,ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి..

చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు..

ఎంపీడీవో ఎస్.రాజేశ్వర్



**మందమర్రి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మండలంలో మంగళవారం జరిగిన రెండు వేరు వేరు కార్యక్రమాల్లో ఎంపీడీవో ఎస్.రాజేశ్వర్ పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు,విద్యార్థులకు పలు సూచనలు చేశారు .మందమర్రి పట్టణంలోనిఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థులకు చిత్ర లేఖనం,క్విజ్,ఉపన్యాసం అంశాలపై పోటీలు నిర్వహించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపీడీవో బహుమతులు అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి ఎ.కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.అలాగే మండలంలోని సారంగపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గ్రామ సర్పంచ్ బచ్చలి రాములతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అధికారుల సూచనల మేరకు ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి ప్రభుత్వం అందించే బిల్లులు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జ్యోత్స్న,పంచాయతీ కార్యదర్శి శ్రావ్య ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం..



**జల్ పల్లి,ఏప్రిల్21(సూర్యరేఖ)** మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బాలాపూర్ మండలం, జల్ పల్లి సబితాఇంద్రారెడ్డి కాలనీకి చెందిన మిరియాల రాజుకు11సంవత్సరాల క్రితం,విజయలక్ష్మి(26)తో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వారికి ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.ఈనెల 20న మధ్యాహ్నం12 గంటలకు రాజు భార్య విజయలక్ష్మి రేషన్ కార్డు కోసం రాజేంద్రనగర్ మండల కార్యాలయనికి వెళ్లాలని తెలిపింది.అయితే రాజు కూడా ఆమెతో వస్తానని చెప్పిన,ఆమె తనకు అత్యవసరంగా వెళ్లాలని చెప్పి ఇంటి నుండి వెళ్లి, తిరిగి రాలేదు.మధ్యాహ్నం రెండు గంటలకు రాజు తన భార్య కోసం రాజేంద్రనగర్ కార్యాలయానికి వెళ్ళగా,ఆమె అక్కడికి వెళ్లలేదని తెలిసింది.రాజు తన భార్య మొబైల్ నెంబర్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని ఉంది.దీంతో రాజు తన భార్య కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ప్రయోజనం లేకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.అయితే తన భార్య ఇంటి నుండి వెళ్లిపోవడానికి,నిఖిల్ అనే వ్యక్తిపై అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య..

మన ఊరి బడిని మనమే బలోపేతం చేసుకుందాం..
చిల్లంచర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యార్హతలు,అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన..
ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి..
పాఠశాలలో పిల్లల్ని చేర్పించడానికి సహకరించాలి..
హెచ్ఎం జయ,సర్పంచ్ సిరాజుద్దీన్






**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని చిల్లంచర్ల ప్రధానోపాధ్యాయురాలు మంద జయ,సర్పంచ్ సిరాజుద్దీన్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పిల్లలను చేర్చుకోవడానికి ముందస్తుగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో 6నుండి 10తరగతి చదివే పిల్లల తల్లిదండ్రులను ఇల్లిల్లు తిరుగుతూ కలిసి పాఠశాలలో గల మౌలిక వసతులను వివరిస్తూ గతంలో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల గురించి కూడా తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిల్లంచర్ల ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యార్హతలు అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన చేయడం జరుగుతుం దన్నారు.వచ్చే సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలు,బ్రేక్ ఫాస్ట్,సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం,వారానికి మూడు కోడిగుడ్లు అదేవిధంగా పిల్లలకు అవసరమైనటువంటి పాఠ్యపుస్తకాలు,కాపీలు ,పెన్నులు,బ్యాగులు,షూ వంటి ప్రతి ఒక్కటి కూడా ఉచితంగానే అందిస్తుందని తెలిపారు.ఈ ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మన ఊరి బడిని మనమే బలోపేతం చేసుకుందామని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని కోరడం ప్రధానోపాధ్యాయులు గాదె అశోక్ రెడ్డిని కూడా కలిసి పాఠశాలలో పిల్లల్ని చేర్పించడానికి సహకరించాల్సిందిగా కోరడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా అశోక రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే పిల్లలకు విలువలతో కూడిన విద్య అందుతుందని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కవిత,శ్రీనివాస్, చందారవీంద్ర కుమార్,రాయిపెల్లి యాకయ్య,భాస్కర్,రహీమున్నీసా,సామ్సన్ సుధాకర్,శ్రీకాంత్,సిఆర్ సి దోమల సత్యశ్రీను,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య,క్రీడలకు ప్రాధాన్యం సమ్మర్ క్యాంప్ ప్రారంభం..

తాను చదువుకున్న కాలేజీకి చీఫ్ గెస్ట్‌గా హాజరైన సర్పంచ్ దండు ప్రవీణ్..

**కారేపల్లి,ఏప్రిల్21(సూర్యరేఖ)** మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీలోని ఎస్ఆర్ఆర్, ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ఢ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలోని"స్ప్లాష్ సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్"ను సర్పంచ్ దండు ప్రవీణ్ ప్రారంభించారు.99 యాక్షన్ ప్లాన్ ప్రజాపాలన-- ప్రగతిప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సమ్మర్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తోందని తెలిపారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని మైనారిటీ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరిరక్షణ చర్యలు తీసుకోవాలని,విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.తాను చదువుకున్న కాలేజీకి చీఫ్ గెస్ట్‌గా రావడం ఆనందంగా ఉందని పేర్కొంటూ,తన విద్యార్థి దశ జ్ఞాపకాలను విద్యార్థులతో పంచుకున్నారు.పాఠశాలలో అవసరమైన సదుపాయాలపై అధికారులు దృష్టి సారించాలని,విద్యార్థులకు మెనూ చార్ట్ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను



ప్రభుత్వం మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.డి.ముజాహిద ్,ప్రాంతీయ సమన్వయకర్త ఎం.జే. అరుణ కుమారి,విజిలెన్స్ అధికారి సీతారాములు, రవూఫ్,ప్రిన్సిపాల్ డి.సావిత్రి,పీఈటీలు,పీడీ కోచ్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం కోసం పోషణ్ పక్వాడ..

అంగన్వాడీలో ప్రత్యేక చర్యలు..
సర్పంచ్ బానోత్ పద్మ రూప్లానాయక్

**కారేపల్లి,ఏప్రిల్21(సూర్యరేఖ)** మండల పరిధిలోని చిన్నమడంపల్లి పంచాయతీ లోని అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం,గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వేడుకలను సర్పంచ్ బానోత్ పద్మరుప్లనాయక్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గీతాబాయ్ మాట్లాడుతూ... పిల్లలు,మహిళల ఆరోగ్యానికి సరైన పోషకాహారం ఎంత ముఖ్యమో వివరించారు.సమతుల్య ఆహారం, తగిన పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు.చిన్నారుల శారీరక, మానసిక అభివృద్ధికి పాలు,గుడ్లు,కూరగాయలు, పండ్లు వంటి పోషకాహారం అవసరమని సూచించారు.పోషణ్ పక్వాడలో భాగంగా గ్రామస్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు పోషకాహారం అందిస్తూ,ఆరోగ్య పరీక్షలు కూడా చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో పోషకాహారంపై చైతన్యం పెరుగుతోందని తెలిపారు. సమగ్ర పోషణ లక్ష్యంగా ప్రభుత్వం



చేపట్టిన ఈ పోషణ్ పక్వాడ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందన్నారు.పిల్లల ఆరోగ్యం మెరుగుపడేందుకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా మరిన్ని ప్రత్యేక చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు ఎస్.దయామణి, సక్కుబాయి, మౌనిక, అన్నపూర్ణ, ఆశా కార్యకర్త జిగితాకుమారి,వార్డు సభ్యులు సరికొండ సుజాత, అయ్యమ్మ,మంగమ్మ,మహిళలు పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన..



**జల్ పల్లి,ఏప్రిల్21(సూర్యరేఖ)** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పహడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పహడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి,శ్రీరామకాలనీ సింఘానియా ఇంటర్నేషనల్ కంపెనీ పరిసర ప్రాంతాలలో ఎస్సై లక్ష్మయ్య, జెడ్.సి.సి,సైబర్ క్రైమ్ అధికారులతో కలిసి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.నకిలీ లింకులు, కాల్స్, బ్లాక్మెయిలింగ్,ఓటీపీలు,పాస్వర్డ్ లు వంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అపరిచితులతో జాగ్రత్త వహించాల ని, డబ్బు వసూలు చేసే కాల్స్ కు స్పందించొద్దని సూచించారు.వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు.ఆన్లైన్ బ్యాంకిం గ్ లావాదేవీల కోసం విశ్వసనీయమైన సురక్షితమైన నెట్వర్క్ లను మాత్రమే ఉపయోగించాలని పేర్కొన్నారు.ఉద్యోగ మోసాలు, రుణ మోసాలు,డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930కి కాల్ చేయాలని,అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు

## రైల్వే స్టేషన్‌లో సౌకర్యాలు మెరుగుపరచాలని ఎంపీకి వినతి..



**మందమర్రి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సామాజిక ఉద్యమకారుడు,హక్కుల పోరాట సమితి జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దపల్లి సత్యనారాయణ డిమాండ్ చేశారు.ఈ మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంపీ నివాసంలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మందమర్రి రైల్వే స్టేషన్ సమీపంలోని నార్లపూర్ గ్రామం వద్ద రైల్వే గేట్ దగ్గర అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఐదేళ్లుగా కొనసాగుతున్నప్పటికీ ఇంకా పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మూడో రైల్వే లైన్ పూర్తయ్యాక గేటు మూసివేయడంతో నార్లపూర్, రామకృష్ణాపూర్ ప్రాంతాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వెంటనే అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే రామగిరి ప్యాసింజర్, కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్,సింగరేణి ప్యాసింజర్ రైళ్లను మందమర్రి స్టేషన్‌లో నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని మూడో లైన్ వరకే పరిమితం చేయకుండా నాలుగో లైన్ వరకూ విస్తరించాలని,ప్రయాణికుల సౌకర్యార్థం పూర్తిస్థాయిలో నిర్మించాలని సూచించారు. వికలాంగులు,వృద్ధుల కోసం లిఫ్ట్ సౌకర్యం కల్పించడంతో పాటు టికెట్ బుకింగ్ కౌంటర్లను ఇరువైపులా ఏర్పాటు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని కోరారు.ఈ అంశాలపై స్పందించిన ఎంపీ వంశీకృష్ణ,ప్రయాణికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఉపాధి హామీ వేతన బకాయిలు రూ. 1805 కోట్లు విడుదల



**దామరగిద్ద,ఏప్రిల్21(సూర్యరేఖ):** ఉపాధి హామీ పథకంలో శ్రామికులకు వేతన బకాయిల చెల్లింపులకు కేంద్ర ప్రభుత్వం రూ.1805 కోట్లు విడుదల చేసింది.2025-26 సంవత్సరానికి విడుదల చేసిన పెండింగ్ బకాయిలు త్వరలోనే శ్రామికుల బ్యాంకు ఖాతాల్లో జామకానున్నాయి.ఉపాధి పనులకు హాజరైన శ్రామికుల గతేడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకు రూ.1042 కోట్ల వరకు పెండింగ్ బకాయిలు ఉన్నాయి.కేంద్రం ప్రస్తుతం విడుదల చేసిన నిధులతో చెల్లించనున్నారు.మిగిలిన నిధులు ఈ నెలాఖరు వరకు చేసే పనులకు ఖర్చు చేయనున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామ మాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ ప్రకటించారు.

# జల్ పల్లిలో మంచినీటి కష్టాలు..

**కేసిఆర్ పాలనలో పారదర్శకంగా మంచినీటి సరఫరా..**

**నేడు రేవంత్ పాలనలో మంచినీటికి గోస పడుతున్న ప్రజలు..**

**జల్ పల్లి హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**






**జల్ పల్లి,ఏప్రిల్21(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో కేసిఆర్ ప్రజలందరికీ పారదర్శకంగా మంచినీటి సరఫరా కొనసాగించారని,రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు మంచినీటి కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మేరకు ఆమె జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో మంగళవారం హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ... ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో మంచినీటి కొరత ఏర్పడడం బాధాకరమన్నారు. తాగునీటి సమస్యపై ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపడం లేదనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతుందన్నారు.99 రోజుల ప్రగతిపాలన పేరుతో కార్యక్రమాలు చేపట్టిన, రాష్ట్రంలో మార్పు మాత్రం కనిపించడం లేదని విమర్శించారు.జల్ పల్లి సర్కిల్ పరిధిలో గత నెల రోజులుగా ప్రజలు నీటి సమస్యతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ఫోన్ ద్వారా తమ ఇబ్బందులు తెలియజేస్తున్నారని తెలిపారు. ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో మంచినీటి సమస్య కొరత ఏర్పడితే, రానున్న రెండు నెలలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందన్నారు.జల్ పల్లి ప్రాంతంలో తమ పార్టీ నాయకులు సొంత ఖర్చులతో ట్యాంకర్లతో నీటి సరఫరా చేస్తున్నారని, నీటి సరఫరా లేకపోయినా బిల్లులు మాత్రం వస్తున్నాయని ,ప్రజలకు ఇది భారంగా మారిందన్నారు.ప్రస్తుతం ఎక్కడ చూసినా వాటర్ ట్యాంకర్లపై ఆధార పడవలసిన పరిస్థితి నెలకొన్నదని,ఇది రేవంత్ రెడ్డి పాలనకు నిదర్శనమని విమర్శించారు.ఎండాకాలానికి ముందే ప్రభుత్వం అప్రమత్తమై చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని హెచ్చరించారు.నీటి కొరత ఉన్న ప్రాంతాలను వెంటనే గుర్తించి ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలని కోరారు.అవసరమైతే నీటి సరఫరా పరిమాణాన్ని పెంచాలని,పాత బోలను మరమ్మత్తులు చేసి, కొత్త మోటర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే జల్ పల్లి పరిధిలో ఉన్న భోజగుట్ట రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.జల్ పల్లి పరిధిలో నీటి లైన్లను విడదీసి సరఫరా మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు.హైదరాబాద్ లో ఉచిత నీటి పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం,జల్ పల్లి వంటి పరిసర ప్రాంతాలలో కూడా అదేవిధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని,క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు నీటి సరఫరా అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి డిప్యూటీ కమిషనర్ బి వెంకట్రాఆమ్,హెచ్ఎండబ్ల్యూ ఎస్ జనరల్ మేనేజర్ కిషోర్,కాజాఅలీ, డిప్యూటీ జనరల్ మేనేజర్ మహేశ్వరరావు,డీజీఎం యాదయ్య,మేనేజర్ నాగుల శ్రీనివాస్,డిఈ ఆయేషా,మాజీ ప్రజా ప్రతినిధులు సయ్యద్ యూసుఫ్ పటేల్, షేక్ అఫ్జల్,పవన్ యాదవ్,షర్ఫుద్దీన్ హామేద్,అలీ మన్సూరి,మక్దూం పటేల్,బర్కత్ అలీ,కైసర్ బామ్,మథిన్ పటేల్, సయ్యద్ అబ్బాస్,గుండు నర్సింగ్,కాట్రగడ్డ వాసు బాబు,జల్ పల్లి సర్కిల్ వాటర్ వర్క్స్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం..





జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య

**మంచిర్యాల,ఏప్రిల్21(సూర్యరేఖ)** జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని నమ్నూర్ డివిజన్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని,ఈ నేపథ్యంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతుల కొరకు వసతులు, ఎలక్ట్రానిక్ కాంటాలు,తేమ మిషన్,గోనె సంచులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో రైతులు దళారుల కారణంగా పంట కొనుగోలులో చాల మోసపోయారని,ఇప్పుడు ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయడం శుభ పరిణామమని,రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండాలని సూచించారు.స్థానిక రైతులు తమకు మరొక కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి సంబందిత మార్కెటింగ్ అధికారులతో చర్చించి త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పథక సంచాలకులు డి.సుభాష్, వ్యవసాయ అధికారి రామకృష్ణ,మార్కెట్ కమిటి చైర్మన్ ముని ,డివిజన్ కార్పొరేటర్ లు లగిశెట్టి రాజయ్య,రాచమల్ల కమల,టి .ఎం.సి.చంద్రయ్య,వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,ఏరియా లెవెల్ ఫెడెరేషన్ ప్రతినిధి సామల మల్లీశ్వరి,మహిళా సంఘ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## హిందూవుల మనోభావాలు దెబ్బ తీనేలా ప్రకాష్ రాజ్ వ్యాఖ్యాలు..

వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసిన నిరుడు పవన్ సాయి



**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** శ్రీరామ,లక్ష్మణులపై సినీ నటుడు ప్రకాష్ రాజ్ చేసిన వ్యాఖ్యలను సహించేది లేదని,ఇలాంటి వ్యాఖ్యలను చేసిన నటుడు ప్రకాష్ రాజ్ సిగ్గు పడాలని బండ్లగూడ జాగీర్ బిజెపి ప్రధాన కార్యదర్శి నిరుడు పవన్ సాయి మండిపడ్డారు.ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు దెబ్బతినెలా ఉన్నాయని,వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందువుల మనోభావాలు దెబ్బతినెలా నిత్యం ఏదో ఒకటి మాట్లాడి పబ్బం గడుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమాజంలో ఒక ద్రోహిగా, సమాజ వ్యతిరేక శక్తిగా ఉన్న ప్రకాష్ రాజ్ రామలక్ష్మణులపై, హిందూవులు ఎంతో పవిత్రంగా భావించే మహాకావ్యమైన రామాయణ గ్రంథంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమన్నారు.సీతారామలక్ష్మణులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కితీసుకుంటూ వెంటనే హిందువులందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని భానుప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు.తక్షణమే హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. సినిమాల్లో డైలాగులు చెప్పినట్లు,యాక్టింగ్ చేసినట్లు దేవుళ్లపై మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు .కోట్లాది మంది ప్రజలు ఆరాధించే దైవం అయిన శ్రీరాముడిని అవమానించేలా ఆయన వ్యాఖ్యలు చేశారని,ఆవ్యాఖ్యలు హిందూవుల మనోభావాలను దెబ్బతీశాయని పేర్కొన్నారు.మరో సారి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి..

మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షుడు అక్కముల మైసయ్య



**శివంపేట,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాసంగి పంట వరి ధాన్యం అకాల వర్షాలకు దళారులు చేతులకు వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లకు,జిల్లా అధికారులకు ఆదేశాలిచ్చి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మైసయ్యా ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లకు,అధికారులకు ఆదేశాలిచ్చి రైతులు ఆరుకాలశీ కష్టపడి పండించిన వరి ధాన్యం రైతు నష్టపోకుండా కేంద్రాలకు ఇచ్చిన వరి ధాన్యం నాలుగు రోజుల్లో కాంట్రాక్ట్ ఎలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని జిల్లా రైతు సంఘం తరపున రైతుల పక్షాన మరొక్కసారి ప్రభుత్వాన్ని అక్క మల్ల మైసయ్యా యాదవ్ డిమాండ్ చేశారు.

## నర్సాపూర్ చెరువు ఆయకట్టు సందర్శించిన ఆవుల రాజిరెడ్డి





**నర్సాపూర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** నర్సాపూర్ లోని రాయరావుచెరువు నుంచి పంట పొలాలకు వెళ్లే నీటి ప్రవాహంలో కొన్నిచోట్ల సరైన కల్వట్లు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆప్రాంతాన్ని ప్రత్యక్షంగా సందర్శించారు.ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాటాడిన ఆయన,సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా సక్రమంగా జరిగేలా కల్వట్ల నిర్మాణ పనులను వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నర్సాపూర్ పట్టణంలో నూతనంగా ఎంపికైన 70మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి మరియు ఆవుల రాజిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పట్టణం డిహెచ్పిఎస్ సమావేశం




**బెల్లంపల్లి,ఏప్రిల్ 21(సూర్యరేఖ)**సిపిఐ కార్యాలయంలో జరిగిన డిహెచ్పిఎస్ సమావేశంలో రాష్ట్ర సమితికి ఎన్నికైన జిల్లా నాయకులను సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దేవి పోచన్న మాట్లాడుతూ...33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పిస్తూ సామాజిక న్యాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత క్రైస్తవుల హక్కులపై జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ,సంబంధిత తీర్పులను పునఃసమీక్షించాలని ప్రభుత్వాలను కోరారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వరంగల్ మహాసభల్లో ఎన్నికైన నాయకులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో ఆసరా కార్డుల పంపిణీ..

సర్కిల్ డీపీఓ స్వాతి



**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** ప్రభుత్వం ప్రజలకు పథకాలను చేరువ చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సర్కిల్ డీపీఓ స్వాతి తెలిపారు.రాజేంద్రనగర్ సర్కిల్--19లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆసరా కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్ల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 60మంది సీనియర్ సిటిజెన్లకు ఆసరా కార్డుల పంపిణీ చేశారు.కార్డులు అందుకున్న సీనియర్ సిటిజెన్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిఓ లక్ష్మణ్,ఆర్పీలు,సీనియర్ సిటిజెన్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం..

రైతుల సంక్షేమానికే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..

ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..

దళారులను నమ్మి మోసపోవద్దు..

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి..

ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్

ఎల్లంపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని ,రైతులు పండించిన ప్రతిధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు.మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని ఎల్లంపేట గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ వేస్తుందన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించేందుకు ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు.రైతులు ఎవరు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశ్యంతోనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నటికీ రైతు సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన, ప్రజాహిత సంక్షేమాలు, అభివృద్ధి సమపాలల్లో అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు .ప్రభుత్వం



ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని,ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ.2389,సాధారణ రకం ధాన్యానికి రూ.2369 మద్దతు ధర లభిస్తుందన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి రాధమ్మ,పిఏసిఎస్ సీఈవో బొల్లెపల్లి నరేష్,నాయకులు ,కార్యకర్తలు, అధికారులు ,రైతులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నియోజకవర్గం అనే ప్రజా కాంక్ష నెరవేరేనా.

సింగరేణి నియోజకవర్గం ప్రజల హక్కా?లేక పాలకుల నిర్లక్ష్యానికి బలైన మరో కలా.?

బొగ్గు తీసుకుంటాం కానీ గుర్తింపు ఇవ్వం ఇదేనా పాలన.?

**కారేపల్లి,ఏప్రిల్21(సూర్యరేఖ)** సింగరేణి మండలం...తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారం..దేశానికి వెలుగులు అందించే బొగ్గు ఇక్కడి నేల నుంచే వెలువడుతోంది.కానీ ఇదే సింగరేణి ప్రాంతానికి రాజకీయంగా మాత్రం చీకట్లు మిగిలిపోవడం ఎంత దురదృష్టకరం.!బొగ్గుతో కోట్లాది ఆదాయం సంపాదించే ప్రభుత్వాలు,అదే ప్రాంత ప్రజలకు కనీస పరిపాలనా హక్కు అయిన నియోజకవర్గ హోదా ఇవ్వడంలో ఎందుకు వెనుకంజ వేస్తున్నాయి.?

**చరిత్ర ఉన్నా...చిత్తశుద్ధి లేని పాలన.!**

ఒకప్పుడు ఇల్లందు నియోజకవర్గంలో భాగంగా ఉన్న సింగరేణి మండలం,గత 15 సంవత్సరాలుగా వైరా నియోజకవర్గంలో కలిపి ఉంచడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.భౌగోళికంగా దూరంగా ఉండటం,పరిపాలన చేరువలో లేకపోవడం వల్ల అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది.ఇది యాదృచ్ఛికమా.? లేక కావాలనే చేసిన రాజకీయ నిర్లక్ష్యమా.? అన్న అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి.

**-ప్రజల డిమాండ్ స్పష్టమే--సింగరేణి కేంద్రంగా కొత్త నియోజకవర్గం..**

సింగరేణి మండలాన్ని కేంద్రంగా చేసుకుని కామేపల్లి, మండలాలను కలిపి ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు చేయాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు.ఇది రాజకీయంగా,భౌగోళికంగా,పరిపాలనా పరంగా సరైన నిర్ణయం అని స్థానికులు చెబుతున్నారు. కానీ ఈ డిమాండ్‌ను పట్టించుకోకుండా సంవత్సరాలుగా ఫైళ్లలోనే నెట్టేస్తూ వస్తున్నారు.

**-పుకార్ల రాజకీయం--ప్రజలను మోసం చేసే కొత్త డ్రామా..**

ఇప్పుడు కల్లూరు మండలాన్ని కేంద్రంగా చేసుకుని కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేసి సింగరేణిని అందులో కలపబోతున్నారనే వార్తలు ప్రజల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి.ఇది అభివృద్ధి పేరుతో మరో అన్యాయం కాదా.?సింగరేణి గుర్తింపును పూర్తిగా చెరిపేయడానికి ఇది కుట్ర కాదా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**-నాయకులు మౌనం ఎందుకు?..**

**-ప్రజలే అడుగుతున్న కఠిన ప్రశ్నలు..**

సింగరేణి మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు,పార్టీలు,అందరూ మౌనం వీడకుండా ఉండటం ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది.

ప్రజల సమస్యలపై పోరాడటానికి ఎందుకు ముందుకు రావడం లేదు.?

**ఉద్యమం చేపట్టడానికి ధైర్యం లేదా.?.**

లేక పదవుల కోసం ప్రజల హక్కులను తాకట్టు పెట్టారా? .యువత,ఉద్యోగులు,కుల సంఘాలు, సామాజిక హితవాదులు,అందరూ




ఒక్కసారిగా లేచి “మా హక్కు మాకు కావాలి”అని డిమాండ్ చేస్తున్నారు.

**సింగరేణి పేరు చెరిపేస్తున్నారా.?**

సింగరేణి అంటే కేవలం ఒక ప్రాంతం కాదు...అది తెలంగాణ గర్వం,కార్మికుల చెమటతో నిర్మించిన చరిత్ర..అలాంటి పేరును పక్కన పెట్టి దూర ప్రాంతాల్లో కలిపేయడం అంటే ఆ చరిత్రను అవమానించడమే కాదా.?

**-ప్రభుత్వం ఈ విషయాన్ని ఎందుకు అర్థం చేసుకోవడం లేదు.?**

ప్రజల ఆవేదన -- “మాకు హక్కులు ఇవ్వకపోతే ఉద్యమమే మార్గం”ఇప్పటికైనా స్పందించకపోతే సింగరేణి ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నారని సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇది కేవలం నియోజకవర్గం కోసం పోరాటం కాదు.. ఇది ఆత్మగౌరవ పోరాటం.!పాలకులకు చివరి హెచ్చరిక సింగరేణి ప్రజల సహనాన్ని పరీక్షించొద్దు. వారి హక్కులను నిర్లక్ష్యం చేస్తే అది రాజకీయంగా తీవ్ర ప్రభావం చూపుతుంది.ప్రజల ఓటుతో అధికారంలోకి వచ్చి,అదే ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే అది ప్రజాస్వామ్యానికి అవమానం. ముగింపు--ఇంకా ఎంతకాలం నిరీక్షణ.? సింగరేణి నియోజకవర్గం ఏర్పాటు--ఇది ఇక డిమాండ్ కాదు...అవసరం.. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటుందా.?లేక ప్రజల కోపాన్ని ఎదుర్కొనే పరిస్థితి వస్తుందా?సమాధానం చెప్పాల్సింది ఇప్పుడు పాలకులే.!

## గ్రామ అభివృద్ధి ధ్యేయంగా హెల్త్ క్యాంపు..

**శివంపేట,ఏప్రిల్21(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పెంజర్ల మమత-నర్సింహా యాదవ్ గ్రామంలో మండల డాక్టర్స్ తో హెల్త్ క్యాప్ ను గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత నర్సింహ యాదవ్,ఉపసర్పంచ్ మస్క్కూరి సత్యనారాయణ, వార్డు సభ్యులు పాలకవర్గం,గ్రామ పెద్దల సహకారంతో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఒక సదుద్దేశంతో ఎందుకు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. గ్రామ ప్రజలు చాలామంది తమ సమస్యలను డాక్టర్లతో చెప్పి ఉచితంగా టెస్టులు చేయించుకొని ఫ్రీగా ఇంజక్షన్ మరియు మెడిసిన్ మందులు ఇవ్వడం పట్ల అదేవిధంగా మొదటిసారిగా గ్రామానికి మండల గవర్నమెంట్ డాక్టర్లను తమ గ్రామానికి రప్పించి ఈ విధంగా వైద్యం అందించడం పట్ల చాలా హర్షం




వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెంజర్ల మమత,తాళ్ల కృష్ణగౌడ్,కోమటి అంజయ్య, గొర్రె మల్లారెడ్డి,ఎలుక మహబూబ్ రెడ్డి,చిట్టబోయిన లీలమ్మ,మస్క్కూరి సత్యనారాయణ,ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్,బోల సదానందం,ఎండి షఫీ ఉద్దీన్,ఉప్పునూతల దత్తాత్రేయగౌడ్, మస్క్కూరి పరుశురాం,మస్క్కూరి కుమార్,ఇందూరి రాజు మరియు చాలామంది వృద్ధులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## బోర గంగయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

కుటుంబానికి తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ..

ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్

గంగయ్య కుటుంబానికి పరామర్శ..



**మరిపెడ,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోర గంగయ్య మరణం పార్టీకి,ఈ ప్రాంతానికి తీరని లోటు అని ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు .మంగళవారం ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని సీతారాంపురం కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోర గంగయ్య కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.గంగయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.గంగయ్య ఆత్మకు శాంతి చేకూరాల ని కోరుకుంటూ,వారి కుటుంబ సభ్యులకు గాఢ సానుభూతి తెలిపారు.వారికి మనోధైర్యం కలిగిస్తూ,తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరా రెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,జిల్లా ఉపాధ్యక్షులు రవి నాయక్,జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి అప్సర్,మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,నాయకులు కాలం రవీందర్ రెడ్డి,షేక్ అఫ్జల్,గుండగాని వెంకన్న,రాంపురం సర్పంచ్ పెండ్లి శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు పానుగోత్ రాములు,మెరుగు రాము, జాటోత్ సురేష్ నాయక్,లూనావత్ జియో రమేష్ నాయక్,నాయకులు మెంచు అశోక్ కుమార్,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,భాషిపంగు రవికాంత్, గుండాగాని వేణు,బోడ రవి నాయక్,జరుపుల విజయ్ నాయక్,బంక ప్రమోద్, షేక్ అక్బర్,జాటోత్ లక్ష్మణ్ నాయక్,మాండన్ కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ తహశీల్దార్ కృష్ణవేణి,సీఐ పవన్ కు మార్, లను కలిసిన కౌన్సిలర్లు..







**మరిపెడ,ఏప్రిల్21(సూర్యరేఖ)** మరిపెడ తహశీల్దార్ కృష్ణవేణి,సీఐ పవన్ కుమార్, లను కౌన్సిలర్లు లూనావత్ జియో రమేష్,జాటోత్ సురేష్, ఇస్లావత్ తిరుపతి,గుగులోత్ నీల లచ్చిరాం,లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తమ వార్డుల పరిధిలోని రైతులు ఎదుర్కొంటున్న భూముల పట్టా పాస్‌బుక్ సమస్యల ను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు .ఈ సమస్యలను త్వరితగతిన పరి ష్కరిం చాలని వారు విజ్ఞప్తి చేశారు .అనంతరం సీఐని కలిసి తమ తమ వార్డుల్లో యువతలో పెరుగుతున్న గంజాయి వంటి డ్రగ్స్ వినియోగంపై ఆందోళన వ్యక్తం చేస్తూ,దీనిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అదేవిధం గా,వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అనే విషయంపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని సీఐని కోరారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు ప్రభుత్వ అధికారులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం..

రాజేంద్రనగర్ లో పాదచారుల కోసం చలివేంద్రం ప్రారంభం..

భారతీయ జనతా పార్టీ గోషామహల్ అసెంబ్లీ ఇంచార్జ్ వై.శ్రీధర్




**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** వేసవికాలంలో పాదచారుల దాహార్తిని తీర్చడంలో చలివేంద్రాలు ఎంతో దోహదం చేస్తాయని భారతీయ జనతా పార్టీ గోషామహల్ అసెంబ్లీ ఇంచార్జ్ వై.శ్రీధర్ అన్నారు. పాదచారుల దాహార్తిని తీర్చాలనే గొప్ప ఆలోచనతో రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డీ సర్కిల్ వద్ద నాయకులు గుడిసె యాదయ్య చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వై.శ్రీధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ..ప్రజా సేవలో ఎప్పుడూ ముందుండే గుడిసె యాదయ్య వేసవి కాలంలో పాదచారుల కోసం త్రాగునీటి సౌకర్యం కల్పించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు.ఎండల తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం మంచి విషయం అని,ప్రతి ఒక్కరూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజ శ్రేయస్సులో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు బాబు,ఎస్సీ మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి ఈ.వేణు గోపాల్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్(చిన్నా),డివిజన్ ఉపాధ్యక్షురాలు సరితా రెడ్డి,నాయకులు సునిగంటి పెంటయ్య,బచ్చల రాజు,మంత్రిచంద్రశేఖర్,జ్ఞానేశ్వర్,జంగయ్య,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేడేను విజయవంతం చేయాలి..

## నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోసం ఉద్యమించాలి..

## రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి





**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని,కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపుతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను నిర్వహించాలని పిలుపునిచ్చారు.కాటేదాన్ రామ్ చరణ్ ఆయిల్ మిల్ చౌరస్తా,మైలార్ దేవ్ పల్లి చౌరస్తాలలో అంతర్జాతీయ మేడే దినోత్సవం గోడ పత్రికను ఆయన కార్మికులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసే వరకు కార్మికవర్గం పోరాటాలు నిర్వహించాలని ఆయన కోరారు.కాటేదాన్,గగన్ పహాడ్ తదితర ప్రాంతాలలో వేలాదిమంది కార్మికులు ఉన్నారని,కార్మికులు, ఉద్యోగులకు కనీస వేతనాలు రూ.26వేలు అన్ని రంగాల కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆయన వాపోయారు. కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను నాలుగు లేబర్ కోడుల రద్దు చేసే వరకు పోరాట కేంద్రంగా కార్మిక వర్గం మేడేను నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ అధ్యక్షులు ఈ సాయిలు, ఉపాధ్యక్షులు ఏ.రాజు,మండల నాయకులు జాషువా, సురేష్, మనోజ్, శ్రీను, రమేష్,పరమేష్,కృష్ణ,కార్మికులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యతకు పక్షుల పాత్ర అమోఘమైంది..

## ప్రకృతి సేవలో భాగస్వాములు కండి.. పక్షుల దాహం తీర్చేందుకు నీటి తొట్టెల ఏర్పాటు..

## మూగజీవాల కోసం నీటి వసతి కల్పించాలి.. అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** కసురుతున్న మండే ఎండల్లో పక్షుల దాహం తీర్చడానికి పూనుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి అన్నారు.చింతకుంట పార్క్ వాకర్స్ పిట్టల నీటి తొట్టెల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు.భానుడి భగభగలకు ప్రకృతి విలవిల్లాడుతున్న వేళ,పక్షులు డీహైడ్రేషన్‌తో ప్రాణాలు కోల్పోకుండా వాకర్స్ ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు.చింతకుంట పార్క్ ఆవరణల్లోని పచ్చని చెట్ల నీడన ప్రత్యేకంగా మట్టి పాత్రలను ఏర్పాటు చేసి,ఒక క్రమశిక్షణతో కూడిన సేవా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ...మండే ఎండలకు సాధారణ మానవులే తట్టుకోలేకపోతు న్నారన్నారు.మానవాళి మనుగడకు పర్యావరణ సమతుల్యత అవసరమన్నారు. పర్యావరణ సమతుల్యతకు పక్షుల పాత్ర అమోఘమైందని అన్నారు.మీ ఇంటి ముందో,బాల్కనీలోనో లేదా మిద్దె పైనో ఒక చిన్న పాత్రలో నీటిని ఉంచాలని,అది ఎండల తీవ్రతకు అల్లాడిపోయే పక్షులకు ప్రాణదానంతో సమానమని డిప్యూటీ కమిషనర్ సూచిస్తున్నారు. మన చుట్టూ ఉన్న జీవజాలాన్ని కాపాడుకోవడం కేవలం ప్రభుత్వానిదే కాదు,ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని వారు తెలిపారు.మానవత్వంతో ప్రతి ఒక్కరూ స్పందించి,తమ పరిసరాల్లో మూగజీవాల కోసం నీటి వసతి కల్పించాలని కోరారు.చింతకుంట పార్క్ వాకర్స్ నుంచి వచ్చిన ఈ పిలుపుతో సామాన్య



ప్రజలు సైతం స్ఫూర్తి పొంది,తమ వంతుగా ప్రకృతి సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.చింతకుంట పార్కుతో సహా అన్ని పార్కులలో పరిశుభ్రత కోసం వారంలో ఒక రోజు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు వెల్లడించారు.పక్షుల దాహాన్ని తీర్చడానికి ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిన చింతకుంట పార్కు వాకర్సును ఆయన అభినందించారు.

# మసాయిపేటలో కల్లు దుకాణం గొడవ రక్తపాతం..

వ్యక్తి దారుణ హత్య..

ఉచిత కల్లు వివాదం చెలరేగి హింసకు దారి..

మూకుమ్మడి దాడిలో ప్రాణాలు కోల్పోయిన దశరథ్

హత్య కేసుతో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు

**మసాయిపేట,ఏప్రిల్ 21(సూర్యరేఖ)** మసాయి పేట గ్రామంలో సోమవారం రాత్రి జరిగిన ఘర్షణ దారుణ హత్యకు దారితీసింది. స్థానిక కల్లు దుకాణంలో చిన్న వివాదంగా మొదలైన గొడవ క్షణాల్లో తీవ్రరూపం దాల్చి ఒకరి ప్రాణం బలితీసుకుంది.గ్రామానికి చెందిన గుడ్డి దశరథ్ (49) సోమవారం రాత్రి సుమారు 8గంటల సమయంలో కల్లు దుకాణానికి వెళ్లగా,అదే సమయంలో వడ్డెర నగేష్ కల్లు ఉచితంగా ఇవ్వలేదని కౌంటర్ వద్ద గొడవకు దిగాడు. ఆగ్రహంతో కల్లు సీసాలను పగలగొడుతూ హంగామా సృష్టిస్తున్న నగేష్‌ను దశరథ్ అడ్డుకొని ప్రశ్నించగా,కోపోద్రిక్తుడైన నగేష్ తన అనుచరులు వడ్డెర శ్రీకాంత్,వడ్డెర దుర్గాస్వామి, వడ్డెర సందీప్‌లతో కలిసి దశరథ్‌పై మూకుమ్మడిగా దాడి



చేశారు.ఈ క్రమంలో శ్రీకాంత్ గ్రానైట్ రాయితో దశరథ్ తలపై బలంగా బాదడంతో ఆయన తీవ్ర గాయాలతో అక్కడికక్కడే





కుప్పకూలిపోయారు. వెంటనే స్థానికులు 108అంబులెన్స్ ద్వారా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడి తమ్ముడు సిద్ధి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి,నిందితులపై హత్య కేసుతో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఘటన స్థలాన్ని డీఎస్పీ,సీఐ వెంకట్ రాజా గౌడ్,ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి సందర్శించి వివరాలు సేకరించారు.

## ప్రజాపాలనలో భాగంగా ఆసరా పెన్షన్ల పంపిణీ





**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** ఆసరా పెన్షన్ లను ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో అందించడం సంతోషంగా ఉందని అత్తాపూర్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి అన్నారు.అందులో భాగంగా అత్తాపూర్ వార్డు కార్యాలయంలో సీనియర్ సిటిజన్ కార్డ్స్ డిస్ట్రిబ్యూషన్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 20మంది సీనియర్ సిటీజన్ లకు ఆసరా కార్డ్స్ అత్తాపూర్ డీసీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీపీఓ,సీఓ అండ్ వీఆర్‌పీ,ఆర్పిలు పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల్లో వృథా ఖర్చు చేస్తే సస్పెండ్

మంత్రి సీతక్క

**దామరగిద్ద,ఏప్రిల్21(సూర్యరేఖ):** గ్రామ పంచాయతీల్లో నిధుల వినియోగంపై మంత్రి సీతక్క కఠిన హెచ్చరికలు జారీ చేశారు.ములుగు మంగపేటలో ఆమె మాట్లాడుతూ..నిధులను మళ్లిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్రతి రూపాయి నిర్దేశిత పనులకే ఖర్చు చేయాలని ,మంచినీటి సమస్యలు,కరెంట్ బిల్లుల వంటి అత్యవసర అవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నిధుల దుర్వినియోగం చేస్తే సస్పెన్షన్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## తమకు కేటాయించిన ఇండ్లలో తప్పకుండా ఉండాలి

- పూర్తైన,నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించాలి
- 2 బిహెచ్‌కే ఇండ్లు తీసుకున్నా నివసించని వారికి రద్దు చేయండి



**రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్21(సూర్యరేఖ):** ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి హౌసింగ్ అధికారులు,ఆర్డీఓలు, తహసీల్దార్లు ,మున్సిపల్ కమిషనర్లు,సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ..జిల్లాలో పూర్తి అయిన,నిర్మాణ దశలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించుటకు ఎంపిక చేసిన లబ్దిదారులకు కేటాయించాలని తెలిపారు.సంబంధిత ఆర్డీఓలు,డిప్యూటీ కమిషనర్లు,ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్2 లిస్ట్ నుండి పేదవారిని ఎంపిక చేయాలని సూచించారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్దిదారులు వాటిలో నివాసం ఉండని లబ్దిదారులందరు వెంటనే తమకు కేటాయించిన ఇండ్లలో నివసించాలని,ఏమైనా ఇబ్బందులు తెలియజేయాలని,లేని యెడల వారికి కేటాయించిన ఇండ్లను రద్దు చేసి కొత్త వారికి కేటాయిం చడం జరుగుతుందని తెలిపారు.సంబంధిత అధికారులందరూ పూర్తి బాధ్యతో పని చేసి నిర్దేశించిన లక్ష్యాన్ని సమన్వయంతో సమిష్టిగా పని చేసి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె.శ్రీనివాస్,జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ డి.చాంప్లా నాయక్,ఆర్డీఓలు,తహసీల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు,హౌసింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి..





కాంగ్రెస్ తో విసిగిన ప్రజలు..
హైడ్రాను ఇంటికి పంపాల్సిందే
కేసీఆర్ చిత్రానికి క్షీరాభిషేకంలో కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ):** కేసీఆర్ పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని,ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందారని మాజీ కౌన్సిలర్,కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.కాంగ్రెస్ పాలకులు హైడ్రా పేరుతో సామాన్య ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు.తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకివస్తేనే హైడ్రాను ఇంటికి పంపవచ్చని ఆయన అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్,ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హైడ్రా అంటే పేదల ఇండ్లను కూల్చుడేనా..?రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని వ్యాఖ్యానించారు.వచ్చిన మొదటి రోజే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తాం..జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్..వెల్లడించిన శుభ సందర్భంగా రెండు డివిజన్ నాయకులు కార్యకర్తలు కోలహాలంగా కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా క్షీరాభిషేకం చేశామన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరివాహక ప్రాంతంలో మూసి సుందరీకరణ డ్రామాతో పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేతలపై నిరంతర పోరాటం సాగించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తనదైన శైలిలో ప్రజా పక్షాన నిలిచిన తీరు యావత్ తెలంగాణ అబ్బురపరిచేలా ఉందన్నారు.వారి పోరాట పటిమకు పార్టీ రాష్ట్ర నాయకులు,వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మొదలుకొని సబితా ఇంద్రారెడ్డి,హరీష్ రావు అనేక దఫాలుగా పర్యటించి మూసీ పరివాహక ప్రాంతంలో పేదల ఇళ్లను కూల్చివేసే హైడ్రాను అడ్డుకున్న తీరు హర్షణీయమని కొనియాడారు.ఈ సందర్భంగా ఇదే విషయంపై నిన్న జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైడ్రాపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ,బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే మొదటి సంతకంతోనే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామన్నారు.పేదల ఇండ్లు కూల్చాడేనా హైడ్రా పని..?మేము అధికారంలోకి ఉన్నప్పుడు 3.5 లక్షల పేదల కుటుంబాలకు పట్టాలు ఇచ్చామని,ఇప్పుడేమో కనీసం పిల్లల పుస్తకాలు కూడా తీసుకోనివ్వకు ండా ఇండ్లు కూలుస్తున్నారని మండిపడ్డారు.భూములు కబ్జా చేయడానికి మూసీ నది దగ్గరున్న పేదల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని, హైడ్రా అంటే పేదల కొంపలను కూల్చుడేనా,రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే ..వచ్చిన మొదటి రోజే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తామన్నారు.మూసీ పేరుతో 15 వేల పేదల ఇండ్లు కూలగొడతారా..? ఇదంతా భూములు కబ్జా పెట్టి రియల్ ఎస్టేట్ దందా,దోపిడీ కోసమే అని కేసీఆర్ అన్నారని వెంకటేష్ తెలిపారు.కేసీఆర్ మాటలు యావత్ తెలంగాణ ప్రజానీకము సంతోషం వ్యక్తపరుస్తూ ఉందని కొనియాడుతూ రాబోయే రోజుల్లో హైడ్రా నుంచి విముక్తి కలుగుతుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ ముదిరాజ్,అక్కెం రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్,సరిత మహేష్,తిరుపతి రెడ్డి,యాదయ్య,కొంపల్లి జగదీష్ ,వెంకటరమణ,మైసిరెడ్డి,ఆప్కో రాజు,బాలరాజు యాదవ్,సునీల్,రాజ్ కుమార్,అశోక్ కుమార్,ఈర్లపల్లి ప్రవీణ్,అనిల్,సింహాచలం,నరేష్ యాదవ్, మల్లేష్, సంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మహేందర్,నరేష్,చంద్రశేఖర్ రెడ్డి,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సంఘం నేత కాకర్ల వెంకట్రామిరెడ్డిని డిస్మిస్



**హైదరాబాద్ :** ఏపీ ప్రభుత్వం ఉద్యోగ సంఘం నేత కాకర్ల వెంకట్రామిరెడ్డిని డిస్మిస్ చేసిన సంగతి తెలిసిందే. ఏపీ ప్రభుత్వం తనను ఉద్యోగం నుంచి తొలగించడంపై వెంకట్రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎన్నికల్లో ఏ పార్టీ తరఫున ప్రచారం చేయలేదని.. ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తనను ఉద్యోగం నుంచి తొలగించడంపై సీఎస్‌కు లేఖ ఇస్తానని.. ఒకవేళ స్పందించకపోతే కోర్టును ఆశ్రయి స్తానన్నారు వెంకట్రామిరెడ్డి.ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రశ్నించినందుకే.. తనను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేశారని చెప్పుకొచ్చారు ఏపీ ఉద్యోగ సంఘం నేత కాకర్ల వెంకట్రామిరెడ్డి . తాను ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేసిన ట్లుగా ఆధారాల ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తాను ఆర్టీసీ డిపోలో ఎన్నికల ప్రచారం చేసినట్లుగా ఆరోపిం చారని.. ఆ డిపోలో సీసీ ఫుటేజ్ బయటపెట్టాలన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని.. అందుకే ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేయాలనుకున్న సమయంలో.. వారిని భయపెట్టడానికి తనను డిస్మిస్ చేశారని ఆరోపించారు.తనను ఉద్యోగం నుంచి తొలగించిన అంశంపై సీఎస్‌కు లేఖ ఇస్తానని.. ఈ నిర్ణయంపై పునరాలోచించాలని కోరతానన్నారు వెంకట్రామిరెడ్డి. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే కోర్టును ఆశ్రయిస్తానని తేల్చి చెప్పారు. తనకు చంద్రబాబు ఉద్యోగం ఇవ్వలేదని.. లక్షలాది మందితో పోటీపడి ఉద్యోగం సంపాదించానన్నారు. తాను బెదిరింపులకు భయపడేవాడిని కాదని.. పోరాటం కొనసాగిస్తానన్నారు. తాను ఎన్నికల్లో ఎక్కడా ఏ పార్టీకి ఓటు వేయమని చెప్పలేదని.. గతంలో ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘ నేతల్ని పక్కన పెట్టుకుని ధర్నాలు చేయలేదా అంటూ వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. తాను జగన్ బంటును అనుకుంటే అనుకోనివ్వండి.. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిందని.. ఈ ప్రభుత్వం ఈ రెండేళ్లలో ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులు రోడ్డుపైకి వస్తారనే భయంతో తనను డిస్మిస్ చేశారని.. ఉద్యోగులు అంత అమాయకులు కాదు, తగిన సమయంలో బుద్ధి చెబుతారని ఘాటుగా స్పందించారు.ఎన్నికల సమయంలో తాను తప్పు చేసినట్లు ఎలాంటి ఆధారాలు లేవని.. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడిగినందుకే కక్షసాధిస్తున్నారని వెంకట్రామిరెడ్డి ఆరోపించారు. అయినా సరే వెనక్కు తగ్గేదిలేదని.. ప్రభుత్వం ఉద్యోగులకు చేస్తున్న ద్రోహంపై నిలదీస్తూనే ఉంటానన్నారు. ఈ ప్రభుత్వంలో ఇప్పటి వరకు పీఆర్సీ లేదు, ఐఆర్ ఇవ్వలేదన్నారు. కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేదన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించినందుకు తనను ఉద్యోగం నుంచి తొలగించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కరోనా కష్ట కాలంలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నేరవేర్చారని చెప్పుకొచ్చారు.

ఏపీ ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించింది. 2024 ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘించినందుకు ఆయన్ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2024 మార్చి 31న వెంకట్రామిరెడ్డి కడప జిల్లాలోని ఆర్టీసీ డిపోల్లో కార్మికులతో సమావేశం నిర్వహించి రాజకీయ ప్రచారం చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై విచారణ జరిపితే ఆయనపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలిందని.. అందుకే ఆయనపై చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం జీవోలో పేర్కొంది. కడప జిల్లాకు చెందిన కాకర్ల వెంకట్రామిరెడ్డి ప్రస్తుతం పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ సెక్రెటరీగా పనిచేస్తున్నారు. 30 ఏళ్లకు పైగా సర్వీసులో కొనసాగారు. సాధారణ ఉద్యోగిగా ఉద్యోగ జీవితం ప్రారంభించిన వెంకట్రామిరెడ్డి.. సచివాలయ ఉద్యోగుల సంఘంలో కీలక నేతగా ఎదిగారు. ఆయన రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

## జీవన్ రెడ్డి యువకుడైతే నిరుద్యోగ యువత గతేంటి?

# కేసీఆర్‌పై కవిత సెటైర్లు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఎండల తీవ్రతతో పాటు రాజకీయ సెగలు కూడా తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. సోమవారం జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ నిర్వహించిన భారీ బహిరంగ సభపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. జీవన్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఘాటుగా స్పందించారు. జీవన్ రెడ్డిని 75 ఏళ్ల నవ యువకుడిగా అభివర్ణించడాన్ని ఆమె ఎద్దేవా చేశారు. జీవన్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి అని అలాంటి వ్యక్తిని పార్టీలో చేర్చుకొని ఏం సందేశం ఇచ్చారని ప్రశ్నించారు.హీట్ సమ్మర్‌లో తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి. సోమవారం జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయగా.. భూపాలపల్లి జిల్లాలో అధికార కాంగ్రెస్ సభను నిర్వహించింది. జగిత్యాలలో సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా నిర్వహించిన సభపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జీవన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ ఆమె సెటైర్లు వేశారు. 75 ఏళ్లు వచ్చిన వ్యక్తిని నవ యువకుడిగా అభివర్ణిస్తే.. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువకులు ఏమవ్వాలి? అని కవిత ప్రశ్నించారు. యువత ఆకాంక్షలను గుర్తించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. కేసీఆర్ తన సభలో ప్రజలకు 'ఉట్టి కథలు' చెప్పారని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలు తప్పు చేశారని అనడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనమని ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి వారిని తప్పుబట్టడం సరికాదని ఆమె మండిపడ్డారు.'బీఆర్ఎస్ పార్టీ ఉట్టి కథలు చెప్పింది. కాంగ్రెస్ పార్టీనేమో పిట్ట కథలు చెప్పింది. ప్రజల కష్టాలను మాత్రం ఎవరూ చెప్పలేదు. జగిత్యాలలో 75 ఏళ్ల కురువృద్ధుడిని పార్టీలో చేర్చుకున్నారు. మరి ఈ సభతోని.. మీకే 25 ఏళ్లు తగ్గిపోయినయ్.. మీరే నవ యువకుడు.. మీరే అద్భుతంగా రాజకీయం చేయాలని చెప్పిన్రు. మరి తెలంగాణలో ఉన్న యూత్ అంతా సచ్చిపోయిన్రా.. బతికున్నరా..? వాళ్ల ఫ్యూచర్ ఏంది..? వాళ్ల కథేంది అనేది నాకైతే అర్థం కాలేదు. అందుకే నేను అందర్ని ఆహ్వానిస్తున్నా.. కొత్తగా మేం పెట్టబోయే పార్టీలో యూత్‌కు అవకాశాలు ఉంటయ్. యూత్ పార్టీగా మేం ఉంటాం. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభలో బీజేపీని పల్లెత్తు మాట అనలేదు. మహిళా రిజర్వేషన్లపై మాట్లాడలేదు. ఆడ బిడ్డలకు భరోసా ఇవ్వలేదు. ఆ పార్టీలో మహిళలకు ఎలాగూ గౌరవం ఉండదు. కనీసం మహిళా రిజర్వేషన్లపైనా మాట్లాడాల్సి ఉంది. మా ఓటమి మీరే కారణమన్నట్లు ప్రజల్ని తప్పుబడుతున్నారు. రాజకీయ పునరేకీకరణ పేరుతో ప్రజల్ని తప్పుదోవపట్టిస్తున్నారు. జీవన్ రెడ్డి పచ్చి తెలంగాణ వ్యతిరేకి. అలాంటి వ్యక్తిని పార్టీలో చేర్చుకొని తెలంగాణ పునర్నిర్మాణం అని మాట్లాడుతున్నారు. ఇది దారుణం.' అని కవిత కీలక కామెంట్స్ చేశారు.ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ప్రజల గొంతుకను వినిపించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆమె ప్రకటించారు. ముఖ్యంగా ఉద్యమకారులకు, యువతకు తన కొత్త రాజకీయ ప్రయాణంలో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఏప్రిల్ 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా తాను కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నట్లు కవిత స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నగరవ్యాప్తంగా పబ్లిసిటీ మెటీరియల్, ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటు విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్యంలో కొత్త శక్తులు ఎదిగేందుకు అవకాశం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కవిత ప్రకటించారు.

## ప్రేమావతిపేట్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఈఈ నాగేందర్ గౌడ్



**రాజేంద్రనగర్,ఏప్రిల్21(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రేమావతి పేట్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఈఈ నాగేందర్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆయన బిల్డింగ్ పనులను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఈఈ నాగేందర్ గౌడ్ పనుల తీరును పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..పనుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు.పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్ గౌడ్,ప్రేమావతి పేట్ మాజీ సర్పంచ్ మజ్జిగ విజయ్ కుమార్ యాదవ్,మజ్జిగ నరసింహ యాదవ్,తమ్మల బోయిన రవీందర్ ముదిరాజ్,వెన్నెల గోపి సాగర్,మామిళ్ళ మహేష్,పుస్తకాల విజయ్, మామిళ్ళ శ్రీశైలం,జాఫర్,ముస్తాక్,ఇలియాస్,కాంట్రాక్టర్ మతిన్, సూపర్ వైజర్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ సిటీలో జంట హత్యలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ శివార్లలోని సుల్తాన్‌పూర్ ప్రాంతంలో జరిగిన జంట హత్యలు స్థానికంగా కలకలం రేపాయి. శంషాబాద్ జోన్ డిసిపి బి. రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 20వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో నగరంలోని పాతబస్తీ మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో హత్య జరిగిందని సమాచారం పోలీసులకు అందింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.అజ్మీరా, అకీల్ అనే వ్యక్తులు తమ నివాసంలోనే మృతదేహాలుగా కనిపించారు. స్థానికుల సమాచారం ప్రకారం మృతుల సొంత సోదరుడే ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక విచారణలో అనుమానిస్తున్నారు. కుటుంబ కలహాలు లేదా మరేదైనా కారణంతో ఈ హత్యలు జరిగాయా అనే కోణంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## తెలంగాణలో ఉద్యోగుల బదిలీలకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్ :** తెలంగాణలో బదిలీల కోసం చాలా కాలం నుంచి వేచి చూస్తున్న ఉద్యోగులకు రేవంత్ రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. ఉద్యోగుల బదిలీలపై ఇప్పటివరకు ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఉద్యోగుల బదిలీలకు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జీవో విడుదల చేశారు. మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలోని అర్హులైన ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్లకు అనుమతులు కల్పించింది. 3 ఏళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది.తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, ప్రభుత్వోద్యోగుల బదిలీలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలో మే ఒకటో తేదీ నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీకి అనుమతి ఇచ్చింది. ఒకేచోట మూడేళ్లు దాటిన వారు బదిలీ కావడానికి అనుమతిని మంజూరు చేసింది. కాగా, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియపై సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది.గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీల ఫైల్‌పై తాజాగా సీఎం రేవంత్ రెడ్డి.. సానుకూలంగా స్పందించడంతో అధికారిక ఉత్తర్వులు వెల్లడి అయ్యాయి. చివరిసారిగా 2024లో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు జరిగాయి. అదే సమయంలో ఒకేచోట 4 ఏళ్లు పని చేసిన ఉద్యోగులను తప్పనిసరిగా ట్రాన్స్‌ఫర్ చేయనున్నారు. అయితే గరిష్ఠంగా 40 శాతం మంది ఉద్యోగులను మాత్రమే బదిలీ చేయనున్నారు. ఇక స్పౌ?జ్, మెడికల్, డిసెబిలిటీ ఉన్నవారికి ఈ బదిలీల్లో ప్రాధాన్యత కల్పించనున్నట్లు జీవోలో ప్రభుత్వం పేర్కొంది

## నిధులపై చర్చకు సిద్ధమా

**హైదరాబాద్ :** తెలంగాణ అభివృద్ధికి మోదీ ప్రభుత్వం అందించిన నిధుల విషయంలో తాము చర్చకు ఎప్పుడూ సిద్ధమేనని రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు. గత పదేళ్లలో కేంద్రం తెలంగాణకు రూ. 12 లక్షల కోట్లు ఇచ్చిందని, కేవలం గత రెండేళ్లలోనే రూ. 1.5 లక్షల కోట్లు కేటాయించిందని గణాంకాలతో వివరించారు.కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎక్కడికి వచ్చినా తాను చర్చకు సిద్ధమని, వారు ఎప్పుడు సిద్ధమో చెబితే తాను వస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఢిల్లీకి వచ్చింది కేవలం కాళేశ్వరం కేసులో చట్టపరమైన సలహాల కోసమేనని, ఆయన తమతో ఎలాంటి రాయబారాలు నడపడం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం మీద సీబీఐ విచారణ కోరాల్సింది పోయి, కేవలం నాణ్యత లేని బ్యారేజీల మీద మాత్రమే విచారణ కోరడం రేవంత్ రెడ్డి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఎండగట్టారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన ప్రాజెక్టుపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు.

### యూ టర్న్‌ల సీఎం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రేవంత్ రెడ్డి మాట మారుస్తున్నారని ఆరోపించారు. గతంలో ఈ ప్రాజెక్టు ఎందుకూ పనికిరాదని, గోదావరిలో కొట్టుకుపోయిందని విమర్శించిన రేవంత్... ఇప్పుడు దానిపై ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని అప్పట్లో గగ్గోలు పెట్టి, ఇప్పుడు సీబీఐకి కేవలం 9 వేల కోట్ల స్కామ్ జరిగిందని అర్థం లేని లేఖ రాయడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్నించారు. అసలు ఏ ఆధారాలను బట్టి సీబీఐ విచారణ చేపట్టాలో సీఎం స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ కుటుంబ సభ్యుల్లో ఒక్కరిపై అయినా ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు తీసుకుందా? అని బండి సంజయ్ నిలదీశారు. ఒక్కో మోటారుకు వందల కోట్లు ఖర్చు చేసి విదేశాల నుంచి తెచ్చారని, ఈ అవినీతి అంతా బయటకు రావాల్సిందేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు గతంలో కేసీఆర్‌కు ఏటీఎంలా ఉంటే, ఇప్పుడు కాంగ్రెస్‌కు కూడా అలాగే మారిందని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ గతంలో పొత్తులు పెట్టుకున్న చరిత్రను గుర్తు చేస్తూ... బీజేపీపై తప్పుడు ప్రచారం చేయవద్దని హితవు పలికారు.మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలకు తీరని అన్యాయం చేశారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కేవలం సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీలకు పదవులు ఇస్తే సరిపోతుందా? అని ప్రశ్నిస్తూ సెటైర్లు వేశారు. డీలిమిటేషన్ ప్రక్రియను అడ్డుకుని దక్షిణాదికి

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,